RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం


www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 366 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 25 మంగళవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# రుణమాఫీపై రగడ



- పథకం వర్తించని రైతులకు న్యాయం చేయాలి..
- బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్ డిమాండ్
- పైసా పైసా లెక్కగట్టి రుణమాఫీ చేశాం..
- ఈ నెలాఖరులోపు 'రైతుభరోసా' ప్రక్రియ పూర్తి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమాధానం

హైదరాబాద్, మార్చి 24 (నగరనిజం): అసెంబ్లీ వేదికగా సోమవారం రాష్ట్ర బడ్జెట్‌పై సాగిన చర్చ వాడీ వేడిగా సాగింది. రుణమాఫీ వందశాతం పూర్తి కాలేదని, రుణమాఫీ వర్తించని రైతులకు న్యాయం చేయాలని బీజేపీ ఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ డిమాండ్ చేయగా.. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే స్పందించారు.దేశంలో రూ.20 వేల కోట్ల రుణాలను ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. మంత్రి అనం తరం సభ్యులెవరూ ప్రశ్నించకుండానే 'రైతుభరోసా'పై స్పష్టతనిచ్చారు. ఈ నెలాఖారులోపు రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేస్తా మని తేల్చిచెప్పారు.ముందుగా సభ ప్రారంభం కాగా నే మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క పురపాలక, పట్టణాభివృద్ధి, బీసీలు, దివ్యాంగులు, మైనార్టీల సంక్షేమం, ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమానికి సంబంధించిన బిల్లులను ప్రవేశపెట్టారు. ఆయా బిల్లులపై ప్రతిపక్ష, విపక్షాలకు చెందిన సభ్యులు అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. అభ్యంతరాలు లేవనెత్తారు. వారి ప్రశ్నలకు మంత్రులు సమాధాన మిచ్చారు.

**● రుణమాఫీ కోసం ఎదురుచూపులు.. :**

**బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్**

రుణమాఫీ వర్తించని రైతులు తమకెప్పుడు రుణమాఫీ వర్తిస్తుందా? అని ఎదురుచూస్తున్నారని, వారం దరికీ ప్రభుత్వం న్యాయం చేయాలని బీజేపీఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ చేశారు. రైతుల సౌకర్యార్థం కం ట్రోల్ రూం ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఆదిలాబాద్‌లో ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నిర్మించేందుకు కేంద్రం ముందుకు వచ్చిందని, కానీ..గత ప్రభుత్వం స్థలం సేకరించలేకపోయిందని, ఈ ప్ర భుత్వమైనా స్పందించి, స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని 25 చెరువులను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో బాగు చేస్తామని కొ న్ని కార్పొరేట్ సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయని, లేక వ్యూ పేరిట ఆయా సంస్థలు కోట్లు దండుకున్నాయని ఆరోపించారు. వాటిపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందన్నారు.సుమారు తొమ్మిదేళ్ల నుంచి రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్లు మూతపడినట్లు కనిపిస్తున్నదని, ఈ ప్రభుత్వమైనా వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రంజాన్ సందర్భంగా అంటూ కేవలం మైనార్టీ విద్యాసంస్థలకు మాత్రమే ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించారని, మిగతా వర్గాల ను విస్మరించారని ఆరోపించారు. ఉగాది సందర్భంగా బీసీ వర్గాలకు చెందిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సైతం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పథకాలు అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆపసోపాలు పడుతున్నారనిఎద్దేవా చేశారు. సీఎం పదవిలో ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని క్యాన్సర్‌తో పోల్చడం సమంజసంగా లేదని అభిప్రాయపడ్డారు.'ఎన్నికలకు ముందు సీఎం కు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా? అవన్నీ తెలియకుండానే ఇష్టారీతిన హామీలెందుకు ఇచ్చారు' అంటూ నిలదీశారు. రాష్ట్ర ఖజానాను నింపేందుకు వి లువైన ప్రభుత్వ భూములను విక్రయించేందుకు సిద్ధపడడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.ఒకవేళ భూము లు అమ్మాలనుకుంటే ప్రభుత్వమే అమ్మనక్కర్లేదని, రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు అప్పగించినా సరిపోతుందన్నారు. 'భూములు అమ్మి చేసే అభివృద్ధి.. ఒక అభి వృద్ధా?' అంటూ మండిపడ్డారు. ఆర్థిక పరిస్థితి బాగా లేదంటూనే సీఎంవో అధికారులు ప్రాజెక్టుల విజిట్ కోసం హెలీక్యాప్టర్లను వినియోగించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

**● పైసా పైసా లెక్కగట్టి రుణమాఫీ చేశాం.. :**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

రుణమాఫీ బీజేపీఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ లేవనెత్తిన ప్రశ్నలకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. 'దేశంలో మరే ఇతర రాష్ట్రంలో అమలు చేయని విధంగా రుణమాఫీ అమలు చేశాం. చిన్న రాష్ట్రమైనప్పటికీ ఒకేసారి రూ. 20 వేల కోట్ల రుణమాఫీ చేసి రికార్డు సృష్టించాం.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో కేవలం రూ.11 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసింది. అది కూడా నాలుగు దఫాలుగా మాఫీ చేసింది. ఆ మొత్తం కనీసం వడ్డీలకైనా సరిపోలేదు. సగం మంది రైతుల రుణాలైనా మాఫీ కాలేదు. ఆ భారాన్ని కూడా ఇప్పుడు మా ప్రభుత్వమే మోసింది. మొత్తంగా లెక్కగట్టి మరీ రైతు రుణమాఫీ చేశాం.తద్వారా రైతులకు రూ.2 లక్షల వరకు రుణవిముక్తి కలిగింది. రైతులను మోసగించిన వారు, దగా చేసిన వారిప్పుడు రుణమాఫీ గురించి మాట్లాడితే రైతులు అసహ్యించుకుంటారని తీవ్ర స్వరంలో వ్యాఖ్యానించారు. అలాగే ఈ నెలాఖరులోపు రైతుభరోసా సొమ్మును సైతం రైతుల ఖాతాల్లో జమ చేస్తామని స్పష్టం చేశారు.

**● ఫీజు రీయింబర్స్‌మెంట్ అందరికీ ఇచ్చాం.. :**

**మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు**

బీజేపీ ఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చేసిన వ్యాఖ్యలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు స్పందించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హులందరికీ చెల్లించామని స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా ఇమామ్, మౌజన్లకు పెండింగ్ వేతనాలు చెల్లించామని స్పష్టం చేశారు. అలాగే ఉగాది సందర్భంగా ఆలయ అర్చకులకు సైతం వేతనాలు చెల్లిస్తామని తేల్చిచెప్పారు.

**● 40శాతం వీధి దీపాలు వెలగడం లేదు.. :**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

హైదరాబాద్ మహానగర పరిధిలో రాత్రిళ్లు 40శా తం వీధి దీపాలు వెలగడం లేదని బీఆర్ఎస్ సభ్యుడు కేపీ వివేకానంద వాపోయారు. సీసీ కెమెరాల నిర్వహణ సైతం అధ్వానంగా ఉందని విమర్శించారు. బడ్జెట్‌లో జలమండలి పనులకు సరైన కేటాయింపులు చేయకపోవడం దారుణమని దుయ్యబట్టారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పద్దులో రూ.120 కోట్లు కేటాయించేందని, ఆ కేటాయింపులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రూ.50 కోట్లకు పడిపోయిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించలేదో సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నగరంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి 72 సబ్ స్టేషన్లు నిర్మించాల్సి ఉందని, ఏడాది క్రితం ఈ ప్రతిపాదన జరిగిందని సభ దృష్టికి తీసుకొచ్చారు.ప్రభుత్వ పెద్దలు తమకు కావాల్సిన వ్యక్తికి కాంట్రాక్టు ఇచ్చేందుకు సిద్ధమైందని, ఏకంగా 200 సబ్ స్టేషన్ల నిర్మాణానికి టెండర్లు పిలిచారని అభ్యంతరం వ్యక్తం చేశారు. పారిశుధ్య పనులకు సర్కార్ రాంకీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని, కానీ.. క్షేత్రస్థాయిలో పనులు మాత్రం కార్మికులే చేస్తున్నారని, బిల్లులు మాత్రం రాంకీ సంస్థకు వెళ్తున్నాయని దుయ్యబట్టారు.ఎల్ఆర్ఎస్ పేరుతో సర్కార్ వసూళ్లకు పాల్పడుతున్నదని, ప్రభుత్వం ఉచితంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చాక రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్తుందని, వాటి గ్రౌండింగ్‌పై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**● 50 శాతం చెరువులు అన్యాక్రాంతం**

**కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

పదేళ్ల పాటు సాగిన బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ మహానగర పరిధిలోని 50శాతం చెరువులు అన్యాక్రాంతమయ్యాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. ధరణి పేరుతో గత పాలకులు ప్రభుత్వ భూములు, పేదల భూములను కొల్లగొట్టారని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన 90 ఎకరాల భూమిని బెదిరించి చౌకగా సొంతం చేసుకున్నారని ఆరోపించారు. కబ్జాలపై విచారణ జరిపించాలన్నారు. హుస్సేన్ సాగర్ నీటిని కొబ్బరి నీరులా మారుస్తానని బీరాలు పలికారని, హైదరాబాద్‌ను డలాస్ చేస్తామని చిలుక పలుకులు పలికారని, కానీ.. ఆచరణలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణాత్మకంగా ముందుకు వెళ్తుందని, దీనిలో భాగంగానే లండన్‌కు దీటుగా ఫ్యూచర్ సిటీ నిర్మిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హయత్ నగర్ వరకు నిర్మించ తలపెట్టిన మెట్రో రైల్ లైన్‌ను పెద్ద అంబర్‌పేట వరకు పొడిగించాల్సిన అవసరం ఉందన్నారు.

**● సర్కార్ భూములు ఎందుకు అమ్మకూడదు?**

ప్రభుత్వ భూముల అమ్మ కంపై బీజేపీ ఎల్పీ ఉపనేత పాయ ల్ శంకర్ ప్రశ్నలకు అసెంబ్లీ వ్యవ హారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమాధానమిచ్చారు. 'భూముల అమ్మొద్దు.. కానీ, అభివృద్ధి కావాలంటే ఎలా కుదురుతుంది' అని ప్రశ్నించారు. ఒకవైపు కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థల న్నింటినీ ప్రైవేటీకరిస్తున్నదని, కానీ.. రాష్ట్రప్రభుత్వం భూములు అమ్మితే మాత్రం తప్పుబట్టడం సరికాదన్నారు.

**● మంత్రి శ్రీధర్‌బాబు**

## బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులూ నిందితులే



**దూకుడు పెంచిన పోలీసులు.. సాక్షులుగా సెలబ్రిటీలు! పంజాగుట్ట పోలీసుల ఎదుట హాజరైన యాంకర్ శ్యామల**

హైదరాబాద్ , మార్చి 24 (నగరనిజం): బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు రోజుకో మలుపు తిరుగుతున్నది. ఈ కేసులో పోలీసులు దూకుడు పెంచారు. దర్యాప్తును వేగవంతం చేశారు. కేసులో సోమవారం కీలక పరిణామం చోటుచేసుకున్నది. తెలంగాణ పోలీసులు జిగిల్ రమ్మీ డాట్ కామ్, ఏ 23, యోలో 247, ఫెయిర్ ప్లే, జీత్ విన్, వి బుక్, తాజ్ 77, వివి బుక్, ధని బుక్365, మామ 247, తెలుగు 365, ఎస్ 365, జై 365, జెట్ ఎక్స్, పరి మ్యాచ్, తాజ్ 777 బుక్, ఆంధ్రా 365 వంటి మొత్తం 19 యాప్స్ నిర్వాహకులనూ నిందితుల జాబితాలో చేర్చినట్లు తెలిసింది.పోలీసులు ఇప్పటికే బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసిన రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, అనన్య నాగళ్ల తదితర సెలబ్రెటీలను సాక్షులుగా మార్చాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం. మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 19న సినీనటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లూయెన్సర్లతో కలిపి మొత్తం 25 మంది కేసులు నమోదయ్యాయి.మరోవైపు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 17న నమోదైన కేసులో ఇప్పటికే విష్ణుప్రియ, టేస్టీ తేజ, రీతూ చౌదరి, కానిస్టేబుల్ కిరణ్, యాంకర్ శ్యామల వంటి ఇన్‌ఫ్లూయెన్సర్లు విచారణకు హాజరు కాగా, మరికొందరు విచారణకు హాజరు కావాల్సిఉంది. కీలక నిందితులైన హర్షసాయి, ఇమ్రాన్ ఖాన్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు.

### విచారణకు సహకరిస్తా: యాంకర్ శ్యామల

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసు విచారణకు తాను పోలీసులకు సహకరిస్తానని యాంకర్ శ్యామల పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఆమె పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. తన అడ్వొకేట్‌తో కలిసి విచారణకు హాజరయ్యారు. పోలీసులు ఆమెను సుమారు మూడు గంటల పాటు విచారించారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడారు.బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు విచారణలో ఉందని, ప్రస్తుతానికి ఆ కేసు విషయమై స్పందించలేనన్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ తప్పు అని తెలుసుకున్నానని వెల్లడించారు. యాప్స్‌లో బెట్టింగ్ పెట్టి నష్టపోయి ఉంటే, అందుకు తాను చింతిస్తున్నానని వ్యాఖ్యానించారు. ఇకపై తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేయనని తెలిపారు.

# అమెరికాలో ఉద్యోగ మాంద్యం ఎన్నారైలపై ప్రభావం

అమెరికాలో ఉద్యోగ మాంద్యం కారణంగా ఎన్నారైలు తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. ఉద్యోగాలు కోల్పోయిన వారు స్వదేశానికి రాగానే సరైన అవకాశాలు దొరకడం లేదని ఆందోళన చెందుతున్నారు. భారతీయ కంపెనీలు అధిక జీతాలతో వారికి అవకాశాలు కల్పించేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. స్థానిక అభ్యర్థులను తక్కువ జీతంతో నియమించడం ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. గత రెండేళ్లుగా అమెరికాలో ఉద్యోగ కోతలు కొనసాగుతుండగా, ట్రంప్ ప్రభుత్వ విధానాలు మరింత ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అక్కడే ఉండాలా, స్వదేశానికి రాబోతుందా అనే సందిగ్ధంలో ఎన్నారైలు ఉన్నారు.

### లిరియల్ లైఫ్ స్టోరీ

సుమారు ఏడు సంవత్సరాల క్రితం ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లిన ఓ యువకుడు, మాస్టర్స్ పూర్తయిన వెంటనే మంచి కంపెనీలో ఉద్యోగం సంపాదించాడు. నెలకు దాదాపు ఆరు లక్షల రూపాయల జీతం పొందుతున్న అతను, ఆర్థిక మాంద్యం కారణంగా ఉద్యోగం కోల్పోయాడు. భారత్‌కు తిరిగి వచ్చినప్పటికీ, హైదరాబాద్, బెంగళూరు, గుర్గావ్ వంటి నగరాల్లో ఉద్యోగం వెతికినా, ఆరు నెలలుగా అవకాశం దొరకలేదు. తక్కువ జీతంతో తన అనుభవాన్ని ఉపయోగించుకోవాలని చూస్తున్న కంపెనీల వైఖరి వల్ల ఇబ్బంది పడుతున్నాడు.

### ఎన్నారైలకు అవకాశాలు ఎందుకు తగ్గుతున్నాయి?

భారత దేశంలో పట్టభద్రులలో కేవలం 42.6% మంది మాత్రమే ఉద్యోగానికి తగిన అర్హతలను కలిగి ఉన్నారని ఇండియాస్ గ్రాడ్యుయేట్ స్కిల్స్ ఇండెక్స్ 2025 వెల్లడించింది. ఏఐ, డేటా ఎనలిటిక్స్ వంటి నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతున్నా, వీటిని నేర్చుకున్న వారి సంఖ్య తక్కువ. విదేశాల నుంచి వచ్చే అభ్యర్థుల్లోనూ ఈ స్కిల్స్ కొరత కనిపిస్తోంది. భారతీయ కంపెనీలు అధిక జీతం చెల్లించకుండా స్థానిక అభ్యర్థులను తక్కువ జీతంలో నియమించడమే దీనికి ప్రధాన కారణం. దీంతో ఎన్నారైలు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా తమను మార్చుకోవడం అవసరం.

### నైపుణ్యాలను పెంపొందించుకోవాలిలిలి

భారతీయ కంపెనీలు క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి నైపుణ్యాలను ప్రాధాన్యత ఇస్తున్నాయి. విదేశాల నుంచి వచ్చేవారు ఈ రంగాల్లో తన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం చాలా అవసరం. అదనంగా, లింక్డిన్, రెడిట్ వంటి వేదికల్లో నెట్‌వర్కింగ్ పెంచుకోవడం ద్వారా అవకాశాలను పెంచుకోవచ్చు.

### స్టార్టప్ సంస్కృతిని ఉపయోగించుకోవాలి

ఇండియాలో స్టార్టప్‌ల పెరుగుదల వేగంగా కొనసాగుతోంది. విదేశాల్లో అనుభవం ఉన్నవారు ఉద్యోగం వెతకడమే కాకుండా, స్వంతంగా స్టార్టప్‌లను ప్రారంభించేందుకు ప్రయత్నించాలి. నిపుణులు కూడా ఇదే సూచిస్తున్నారు. ఇకపై విదేశాల నుంచి భారత్‌కి రాగానే ఉద్యోగం దొరుకుతుందని ఆశించకుండా, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం, కొత్త అవకాశాలను అన్వేషించడం అత్యవసరం.

# తెలంగాణలో త్వరలో మంత్రివర్గ విస్తరణ



హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గత ఏడాదిన్నరుగా మంత్రివర్గ కూర్పుపై జరుగుతున్న కసరత్తు పూర్తికావడంతో ఖాళీగా ఉన్న ఆరు స్థానాలను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఉగాది పండుగ నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపుతో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లారు. అక్కడ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. ఇందిరాభవన్‌లో జరిగిన ఈ సమావేశంలో దాదాపు రెండు గంటల పాటు మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పు, నామినేటెడ్ పదవుల భర్తీ, రాష్ట్రంలోని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా, ఖాళీగా ఉన్న ఆరు మంత్రిపదవుల భర్తీపై ఎక్కువగా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ పదవుల కోసం దాదాపు డజన్ మంది ఎమ్మెల్యేలు పోటీపడుతున్నారు. జిల్లాల సమీకరణ, సామాజిక సమతుల్యతతో పాటు ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన నేతలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూడా సమావేశంలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

# పరీక్షలు నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ పాత్రే అత్యంత కీలకం: డిఇఓ రమేష్ కుమార్



నాగర్‌కర్నూల్‌జిల్లా, మార్చి ,24, (నగరనిజంప్రతినిధి ఎర్రంనాగేంద్రం): నాగర్ కర్నూల్ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, సోమవారం నిర్వహించిన ఇంగ్లీష్ పరీక్షకు 10,562 మంది విద్యార్థులకు గాను, 10,537 మంది విద్యార్థులు హాజరుకాగా, 25 మంది విద్యార్థులు నేటి ఆంగ్ల పరీక్షకు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి ఇంగ్లీష్ పరీక్షల నిర్వహణను డిఈఓ రమేష్ కుమార్ సోమవారం సందర్శించారు.పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాల ఓపెన్ చేసే ప్రక్రియను డిఈఓ పరిశీలించారు. ఎలాంటి సమస్యలు తప్పకుండా పరీక్షలను అత్యంత సజావుగా కొనసాగించాలని చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 60 పరీక్ష కేంద్రాల్లో పది పరీక్షలు అత్యంత ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని తెలిపారు. అంతకుముందు ఉదయం 8 గంటలకు డిఈఓ కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నుంచి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని 60 పరీక్షా కేంద్రాల సియస్,డివోలతో సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ పాత్రే కీలకమని, పదవ తరగతి పరీక్షల విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుండి కల్వకుర్తి పట్టణంలోని 8 పరీక్ష కేంద్రాలకు, నేటి ఆంగ్ల పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియను డీఈవో పరిశీలించారు. సరైన కోడ్ నెంబర్ ను సరిచేసుకొని ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియను కొనసాగించాలని డిఇఓ సూచించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని సూచించారు. కేంద్రాల్లోకి ఏ ఒక్కరు కూడా సెల్ ఫోన్ తీసుకురావడానికి వీల్లు లేదని డిఇఓ స్పష్టం చేశారు. విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, తదితర సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతో భవిష్యత్‌కు పునాది డీఈవో రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా ,మార్చి ,24, (నగరనిజం ప్రతినిది ఎర్రం నాగేంద్రం) : ప్రతి విద్యార్థిని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే భవిష్యత్‌కు పునాది వేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం డిఇఓ రమేష్ కుమార్ కల్వకుర్తి పట్టణంలో కొనసాగుతున్న ఉరుకొండ కేజీబీవీ విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ..మెనూ ప్రకారం శుచి, రుచిగా భోజనం అందించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. అనంతరం ఆయన 9వ తరగతి విద్యార్థినులతో మాట్లాడుతూ..చదువుతో పాటు తల్లిదండ్రులు మీపై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్ట పడి చదవాలన్నారు. 9వ తరగతి విద్యార్థుల గణిత, ఆంగ్ల, హిందీ సబ్జెక్టుల సామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థుల ఏకాగ్రతను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన తోపాటు ప్రిన్సిపాల్ శైలజ ఉన్నారు.

# మరికల్ తైబజార్ వేలం పాట రూ.11 లక్షల 50 వేలు

- తై బజార్ ను దక్కించుకున్న కొండేటి తిరుమలయ్య





నారాయణపేట,మార్చి 24,( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మరికల్ తై బజార్ వేలం పాటను గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యాం సుందర రెడ్డి సమక్షంలో వేలం పాట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మరికల్ మండల ఎం పి ఓ పావని, గ్రామ స్పెషల్ ఆఫీసర్ లు హాజరయ్యారు. ఈ వేలం పాట లో మహేందర్, శ్యామలప్ప, చెన్నయ్య, ఆంజనేయులు, గోప చెన్నయ్య, ఎల్లప్ప సీమ శ్రీనివాసులు, సీమ చిన్న రాములు తో కలిపి 8 మంది ముందుకొచ్చారు. ఈ వేలం పాటలో కొండేటి తిరుమలయ్య మరికల్ తైబజార్ వేలంపాట రూ 11 లక్షల 50 వేలకు దక్కించుకోవడం జరిగింది. రెండవ స్థానంలో గుప చెన్నయ్య నిలిచారు. గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటకొండలో సిసి కెమెరాల ఏర్పాటు కోసం కోటకొండ ముదిరాజ్ సంఘం రూ,20 ఆర్థిక సాయం

- ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన రూరల్ ఎస్సై రాములు



నారాయణపేట,మార్చి 24,( నగర నిజం)::నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు కోసం కోటకొండ ముదిరాజ్ సంఘం వారు రూ 20వేల ఆర్థిక సహాయాన్ని రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై రాములు కి అందించారు. ఈ సందర్భంగా ఎస్సై రాములు కోటకొండ ముదిరాజ్ సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఇంకా చాలా ప్రముఖులు యువకులు ఉన్నారు.వాళ్ళ కూడా వారికి తోచిన సాయం చేస్తే గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తే గ్రామాలు ఎలాంటి సంఘటనలు జరగకుండా గ్రామంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎదురింటి శ్రీను,ఎడ్ల రాజు దస్తప్ప,కావలి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో యుజిడి పనులు ప్రారంభం

- మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి సహకారంతో





జవహర్ నగర్ మార్చి 24 ( నగర నిజంన్యూస్): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ కారింగుల నర్సింగరావు (కేఎన్ఆర్) కాలనీలో సోమవారం కాలనీ ప్రజల సొంత నిధులతో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహకారంతో యుజిడీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని కేఎన్ఆర్ కాలనీలో కాలనీవాసుల సొంత నిధులతో పాటు తన సహకారంతో యూజి డీ డ్రైనేజీ పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందని కాలనీల అభివృద్ధికి ప్రభుత్వ నిధులే కాకుండా ప్రజలుసొంత నిధులను సేకరించి వెచ్చించడం ముదాబావమని తెలిపారు. కాలనీలో 260 మీటర్ల విస్తరణలో శంకుస్థాపన చేసిన శ్రీనివాస్ అనంతరం మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలని పట్టణాలని నగరాలని నగరాలలోని కాలనీలు అభివృద్ధి చెందుతేనే పట్టణం అభివృద్ధి చెందుతుందని తద్వారా దేశం అభివృద్ధి పదంలోకి పయనిస్తుందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా తమ కాలనీ అభివృద్ధి కోసం కలసికట్టుగా కృషి చేయడం అభినందనీయమని ఇలాగే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్ ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జవహర్ నగర్ అభివృద్ధిపై తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవ్, సింగన బాలరాజు, కెఎన్ఆర్ కాలనీవాసులు నంగునూరు అశోక్ గుప్తా, కారింగుల రాజు, పందిరి శ్రీనివాసులు, కూటి కంటి వెంకటేష్ గౌడ్, కందుల శంకర్, రాజు గౌడ్, మోహన్, ఉచ్చంతల రాములు, దుంపల రాములు, భాషెట్టి వీరేష్, సంద్రి గోపాల్, చంద్రమౌళి, రమేష్ చారి, అబ్దుల్లా, యాకమ్మ, మహేశ్వరి, పందిరి పద్మ, కే. పద్మ, మంజుల, యాదలక్ష్మి, మంజుల, అండాలు, లక్ష్మి, స్వరూప, లక్ష్మీ మోహన్, కైరున్నిస, తదితర కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి



- మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి

నారాయణపేట, మార్చి 24, ( నగర నిజం ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యం లో ప్రవేశపెట్టిన ఎల్ ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. సోమవారం మరికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్ పట్టణ కేంద్రంలో ప్లాట్లు కొనుగోలు చేసిన, ఉన్నవారు ఎల్ఆర్ఎస్ 25 శాతం ప్రభుత్వాన్ని చెల్లించాలని ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని మరికల్ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మౌలిక వసతులను కల్పిస్తాం కల్పిస్తాం

- మరికల్ మండల ఎం పి ఓ పావని



నారాయణపేట, మార్చి 24( నగరనిజం ): మరికల్ మండల కేంద్రంలో గల తై బజార్లో మౌలిక వసతులను తప్పనిసరిగా కల్పిస్తామని మరికల్ మండల ఎంపీవో పావని అన్నారు. సోమవారం పై బజార్ వేలంపాట జరుగుతుండగా మరికల్ యువకమండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తై బజార్ లో కూరగాయలు అమ్ముకునే వారికి మౌలిక వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన వివరించారు. మౌలిక వసతులు కల్పించిన తర్వాతనే వేలం పాట పాడాలని సమావేశంలో కోరారు. అందుకు మండల ఎంపీఓ పావని మాట్లాడుతూ సంత బజారులో తప్పనిసరిగా మౌలిక వసతులను కల్పిస్తామని సమావేశంలో హామీ ఇచ్చారు. అదేవిధంగా మరికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి గత నాలుగు నెలల నుండి జీతాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందికి రావాల్సిన జీతాలను సకాలంలో చెల్లించాలని ఆయన అధికారులను కోరారు. గ్రామ యువకులు హరీష్ కుమార్ రాజేష్, మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, ట్రైసన్ రాఘవేంద్ర, చెన్నయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి గారి ఆదేశాలతో 33 మంది కల్వరాల గ్రామ రైతులకు స్ప్రింక్లర్ పైప్‌లు అందజేత



కొల్లాపూర్ మార్చి 24 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కల్వరాల గ్రామంలో గతంలో డిడి కట్టిన 33 మంది రైతులకు అనంత బయోటెక్ కంపెనీ ద్వారా ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 25 స్ప్రింక్లర్ పైప్ లు,అయిదు నల్లాలు నేడు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ మరియు హార్టికల్చర్ అధికారి కృష్ణ లబ్ధిదారులైన రైతులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎ బి టి కంపెనీ ఉద్యోగి అంజి, కల్వరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత దయాకర్, మండ్ల రాముడు, ఈలకత్తి ఆంజనేయులు, దేరంగుల ఆంజనేయులు, బత్తుల రంజిత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# -తెలంగాణలో మరో సచిన్, ధోనీని తయారు చేస్తాం - స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి

- హెచ్ సి ఏ నిర్లక్ష్యం వల్ల గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహం లభించడం లేదని ఆవేదన
- అమెరికాలో స్థిరపడి తెలంగాణలో క్రీడలను ప్రోత్సహిస్తున్న అరుణ్ కుమార్
- శంషాబాద్ తొండుపల్లి ఎంపీఎస్ మైదానంలో అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం
- పోటీలను ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర





రాజేంద్రనగర్, మార్చి 24(నగరనిజం ప్రతినిధి)..హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు ధీటుగా తెలంగాణ లోని గ్రామీణ ప్రాంతాల నుండి మరో ధోని, విరాట్ కోహ్లీ లాంటి క్రీడాకారులను తయారు చేయడమే తమ లక్ష్యం అని ప్రకటించారు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సి ఏ) సవతి ప్రేమ కారణంగా గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఆదరణకు నోచుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను జాతీయస్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకొని తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ను నెలకొల్పడం జరిగిందని ఆయన ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఎంపీఎస్ మైదానంలో టీటీడీసీఏ ఆధ్వర్యంలో తలపెట్టిన అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్స్ ను సోమవారం నాడు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ప్రారంభించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్స్ ను ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.... క్రీడాకారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన స్పోర్ట్స్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి... హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహార శైలిని తూర్పారబట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో మరో సచిన్, ధోని, విరాట్ కోహ్లీ లాంటి క్రీడాకారులు ఎందరో ఉన్నప్పటికీ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ( హెచ్ సి ఏ) నిర్లక్ష్య వైఖరి కారణంగా వారు గుర్తింపు పొందలేకపోతున్నారని విమర్శించారు. ఈ తరుణంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు ధీటుగా తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ మేరకు బీసీసీఐ కి సమాచారం ఇవ్వడం జరిగింది అని వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. మరోవైపు కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుమారుడు జైషా తలుచుకుంటే టీటీడీసీఏ గ్రామీణ ప్రాంత క్రీయకారులను జాతీయస్థాయి లో రాణించేలా కృషి చేస్తుందని వెంకటేశ్వర్ రెడ్డి ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించారు. తెలంగాణ లోని ఖమ్మంలో జన్మించిన అరుణ్ కుమార్ తెలంగాణ గడ్డపై క్రీడలను ప్రోత్సహించాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని వెంకటేశ్వర రెడ్డి ప్రశంసించారు. మండుతున్న ఎండలను ఏమాత్రం లెక్కచేయకుండా అమెరికా నుండి క్రీడాకారులను హైదరాబాద్ కు రప్పించి తెలంగాణ జట్లతో ఆడిస్తుండడం తెలంగాణ గడ్డపై అరుణ్ కుమార్ కు ఉన్న అభిమానానికి నిదర్శనమని ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. తెలంగాణ గడ్డపై క్రీడ పోటీల్లో రాణిస్తున్న క్రీడాకారులను అమెరికా గడ్డపై ఆడించాలనే లక్ష్యంతో అరుణ్ కుమార్ క్రీడల అభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందిస్తుండడం మరువలేనిదన్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల నుండి మరో సచిన్, ధోనితో పాటు విరాట్ కోహ్లీ లాంటి ఎందరో క్రీడాకారులను టీటీడీసీఏ తయారు చేస్తుందని వెంకటేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

- తెలంగాణలో క్రీడాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యం - ఎన్నారై అరుణ్ కుమార్

తెలంగాణ గడ్డపై క్రీడాకారులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అమెరికాలో స్థిరపడ్డ తెలంగాణ వాసి, ఎన్ఆర్ఐ అరుణ్ కుమార్ ప్రకటించారు. తెలంగాణలో బీసీసీఐ గుర్తించేలా క్రీడాకారులను తీర్చిదిద్దడానికి స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి పడుతున్న శ్రమను గుర్తించి తాను తన వంతు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ గడ్డపై అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్స్ లో తలపడడానికి అమెరికా లోని వివిధ రాష్ట్రాల నుండి క్రీడాకారులను ఎంపిక చేసి హైదరాబాద్ కు తీసుకురావడం జరిగిందని అరుణ్ కుమార్ వెల్లడించారు. అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్స్ లో ఆడుతున్న క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయస్థాయిలో రాణించాలని కోరుకుంటున్నట్లు ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



# పది మూల్యాంకన కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన డీఈవో రమేష్ కుమార్

- ఏప్రిల్ 7వ తేదీ నుండి పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం



నాగర్ కర్నూల్ మార్చి 24 ( నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానుందని, అందుకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలని డిఇఓ రమేష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు కానున్న పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని డిఇఓ రమేష్ కుమార్ సందర్శించారు.ఇప్పటివరకు వివిధ జిల్లాల నుంచి నాగర్ కర్నూల్ జిల్లాకు చేరిన పదో తరగతి జవాబు పత్రాలను భద్రపరిచిన గదికి వేసిన సీల్ నుడిఇఓ పరిశీలించారు.

**• ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ...**

మూల్యాంకన కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు కావలసిన బెంచీలు కుర్చీల ఏర్పాట్లతో పాటు, జవాబు పత్రాల కోడింగ్ తదితర అంశాలపై చర్చించారు. మూల్యాంకనం కోసం వచ్చే ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ఫ్యాన్లు ఏర్పాటు , ఎవరైనా అనారోగ్యానికి గురైతే ప్రథమ చికిత్స అందించేందుకు వైద్యారోగ్య శాఖ ద్వారా ఏఎన్ఎం, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, తిరిగి 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్పాట్ నిర్వహించేలా ఈ సమయంలో ఇతర వ్యక్తులను లోనికి అనుమతించరాదని, స్ట్రాంగ్ రూమ్ వద్ద డ్యూటీలో ఉన్న బందోబస్తు పోలీసుకు సూచించారు. మూల్యాంకన విధానాన్ని పరిశీలించేందుకు అన్ని గదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎస్ఎస్సి స్పాట్ కు పకడ్బందీ ఏర్పాటు చేయాలని డిఇఓ సూచించారు. డీఈఓ వెంట పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, సహాయ అధికారి సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు తదితరులు ఉన్నారు.

# శ్రీ గిరి లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు



గజ్వేల్ మండలం, మార్చి ,24,(నగర నిజం): శ్రీ గిరిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ శ్రీ గిరి లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి ఏటా నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలకు భక్తులు ఆయా ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారు.మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో ఒకే రేఖపైన వెలసిన మూడు దేవాలయాలు అయినా యాదగిరి, నాచాగిరి, శ్రీగిరి క్షేత్రాలని , అందులోనే భాగంగా నేడు శ్రీగిరి పల్లి గ్రామంలో స్వయంభూగా వెలిసిన శ్రీ గిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఎంతో మహిమగల దేవాలయం అని, ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా స్వామి వారి కల్యాణమహోత్సవం నిర్వహించడం సంతోశకరమైన విషయం అని, తెలంగాణ వచ్చాక తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలయాల అభివృద్ధి కి ఎంతగానో కృషి చేశారాని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పొట్ట యాదగిరి, రాజేశం, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు

# టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జనరల్ బాడీ మీటింగ్




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మార్చి ,24,(నగర నిజం) : సెయింట్ మాజ్ స్కూల్, మలక్ పేట్, హైదరాబాద్ లో టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలతో జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాస్టర్ స్వామి పాల్గొనడం జరిగింది.మరియు టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ సిద్దిపేట్ జిల్లా ఆఫీలియేషన్ కూడా తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాస్టర్ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిణీ, విద్యార్థులు మరియు యువకులు మీరు నేర్చుకున్న ఓలంపిక్ రికాగ్నైస్డ్ టైక్వాండో విద్యకు సంబంధించిన సర్టిఫికెట్ మీయొక్క భవిష్యత్తులో ఉపయోగపడుతుంది.కావున ఈ క్రీడని ప్రతి ఒక్కరు తప్పకుండా నేర్చుకోవాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్టేట్ జనరల్ సెక్రటరీ వాహజ్ అలీ, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ మరియు స్టేట్ ట్రెజరర్ మారుతీ పాల్గొనటం జరిగింది

# కెసిఆర్ అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తున్నాం

- కెసిఆర్ బర్తరఫ్ కోసం న్యాయపరంగా దృష్టి పెడతాం
- ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకుంటాం
- నెలరోజుల్లోబాధిత కుటుంబాలతో చర్చించి ఆదుకునేలా చర్యలు
- గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి,24,(నగర నిజం): బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తుండగా, కెసిఆర్ బర్తరఫ్ కోసం న్యాయపరంగా దృష్టి పెడతామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ సీఎం కెసిఆర్ ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు అంక్షా రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సిద్దిపేట నుండి రాజ్ భవన్ వరకు పోరుబాట పాదయాత్ర చేపట్టారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ కాంగ్రెస్ నేతలను తన నివాసానికి రప్పించి డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి, భూమ్ రెడ్డి లతో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను వారు ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నెల రోజుల్లో నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చర్చిద్దామని, వారిని అన్ని రకాల ఆదుకునేలా చర్యలు తీసుకుందామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గజ్వేల్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులకు నిధులను మంజూరి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా నర్సారెడ్డి ఆరోగ్యం బాగా లేనప్పటికీ పాదయాత్ర చేపట్టడం పట్ల కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపిందని అన్నారు. అనంతరం పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులతో ఆయన కరచాలనం, అభివాదం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక కార్యదర్శి సాజిద్ బేగ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మాజీ జెడ్పిటిసి ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు లక్ష్మారెడ్డి, మోహన్, సలీం, ఆయా మండలాల బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, లింగారావు, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, కిష్టా గౌడ్, నాయకులు వెంకట్ నర్సింహారెడ్డి, అట్ల భాస్కర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పల్లెర్ల రవీందర్ గుప్త, సుకేందర్ రెడ్డి, సుల్తాన్, తిరుమల్ రెడ్డి, మాధవరావు, రమేష్ గౌడ్, ఉడెం సారిక శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప కృప అందరిపైనా ఉంటుంది

- చేగుర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ మామిళ్ల విఠల్
- 2,22,222/- రూపాయల భారీ విరాళం అందజేసిన, చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ్ళ పాండయ్య కుమారుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్,



షాద్నగర్ ప్రతినిధి మార్చి 24 నగర నిజం నందిగామ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం పునర్ నిర్మాణానికి తన వంతుగా నందిగామ మండలం పరిధిలోని చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ్ళ పాండయ్య కుమారుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ 222222 రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ్ళ పాండయ్య కుమారుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ దేవాలయ కమిటీ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ్ళ పాండయ్య కుమారుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ దేవాలయ కమిటీ సభ్యులు చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ్ళ పాండయ్య కుమారుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు జిల్లెల్ల బాల్రెడ్డి, లక్ష్మయ్య యాదవ్, చెక్కలు ఎల్లయ్య, హరి జీవన్, బంటారం సుదర్శన్ గౌడ్, నవపేట్ శేఖర్ గౌడ్, నారాయణ గౌడ్, దేపల్లె కుమార్ స్వామి గౌడ్, దేపల్లె అశోక్ గౌడ్, మరియు మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, చేగూరు సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, నందిగామ చైర్మన్ తోట రాజగోపాల్, మాజీ సర్పంచులు జిల్లాల వెంకటరెడ్డి, జెట్ట కుమార్, బండి నీలమ్మ రాజు, రాజు నాయక్, జెకె నరసింహ, మరియు బుయ్యని మల్లేష్ గౌడ్, నారాయణ గౌడ్, ఎద్దుల శ్రీకాంత్ గౌడ్, బంటారం జంగయ్య గౌడ్, కుమార్ గౌడ్, వడ్ల శ్రీనివాస్ చారి, సుధాకర్, లింగం, బండి బుచ్చయ్య, యాదగిరి, నాగేందర్, నరసింహ, నాగరాజు, శ్రీనివాస్, బండి రమేష్, నిరంజన్ గౌడ్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం ఉరితాళ్లను ముద్దాడిన విప్లవవీరుడు ' భగత్ సింగ్ '

- భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు రావాలి
- సామ్రాజ్యవాదం, మతోన్మాధంపై క్షేత్రస్థాయిలో ఉద్యమాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.జగన్
- ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన




ఇబ్రహీంపట్నం, మార్చి 24 ( నగరనిజం) : దేశ స్వాతంత్ర్యం కోసం ఉరితాళ్లను ముద్దాడిన విప్లవవీరుడు భగత్ సింగ్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు రావాలన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాత్రి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని సాగర్ రహదారిపై కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బి.సామెల్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో పోరాడి ప్రాణాలర్పించిన విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజు గురు, సుగుదేవులని కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని బెదిరించిన ధీరులు అన్నారు. దేశానికి స్వాతంత్రం స్వేచ్ఛ కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఉరికంబానికి అర్పించిన వీర కిశోరాలు, దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయికగా నిలిచిపోతారని తెలిపారు. నేటితరం యువకులు భగత్ సింగ్, రాజు గురు, సుకుదేవులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు మద్యానికి దూరంగా ఉండాలన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ లకు ఆకర్షణ కావొద్దని అన్నారు. నేటి పాలకులు భగత్ సింగ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించడానికి ఎందుకు జడుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన బీజేపీ అసెంబ్లీలో భగత్ సింగ్ అంబేద్కర్ ఫోటోలను తీసేసి బ్రిటిష్ వాళ్లకు ఊడిగం చేసిన సవర్కర్ ఫోటోలు పెట్టడం దుర్మార్గమన్నారు. జాతీయ ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటమే వీరులకిచ్చే నిజమైన నివ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు చాతళ్ళ జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి ఎలేష, మండల కమిటీ సభ్యులు తులసిగారి నరసింహ, ఆనంద్, ప్రభుదాస్, పురుషోత్తం, శంకర్, విగ్నేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాఘవేందర్, దశరథ, నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చరణ్, మండల అధ్యక్షులు శ్రీకాంత్, వినయ్,సాయి కుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఛలో రామోజీ ఫిలింసిటీ

- పేదల ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యం
- ఇంటి స్థలాల పోరాట కన్వీనర్ పి.జగన్
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక



ఇబ్రహీంపట్నం, మార్చి 24 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మండలం నాగంపల్లి రెవెన్యూ 189,203 సర్వే నెంబర్లలో రామోజీ యాజమాన్యం ఆక్రమించిన పేదలకు కేటాయించిన ఇంటి స్థలాలను స్వాధీనం చేసుకోవడానికి ఈనెల 26 న లబ్ధిదారులందరితో కలిసి చలో రామోజీ ఫిలింసిటీ కార్యక్రమానికి పిలుపునివ్వటం జరిగిందని రామోజీ ఫిలింసిటీ ఇంటి స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ పి.జగన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరవుతున్నారని తెలిపారు. సీపీఐ(ఎం) పార్టీ పోరాట ఫలితంగా 2007లో అప్పటి ప్రభుత్వం నాగన్ పల్లి, పోల్కంపల్లి, ముకునూర్, రాయపోల్ గ్రామాలలోని పేదలందరికీ 60 గజాల చొప్పున 640 మంది పేదలకు ఇంటి స్థలం సర్టిఫికెట్లు ఇచ్చిందని పొజిషన్ కూడా చూపించింది, కానీ ఆ స్థలాల్ని రామోజీ యాజమాన్యం ఆక్రమించి పేదలను ఆ స్థలాల వైపు రానీయకుండా అడ్డుకుంటుందని తెలిపారు. అనేకమార్లు జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వోలకు విన్నవించిన ఫలితం లేదని అధికారులు కూడా రామోజీ యాజమాన్యానికి కొమ్ము కాస్తున్నారని అన్నారు. ఇంటి స్థలాలను స్వాధీనం చేసుకోవడానికి అనేక పోరాటాలు నిర్వహించామని అందుకోసమే ఈ నెల 26న చలో రామోజీ ఫిలిం సిటీకి పిలుపునిచ్చి ఎవరి ఇంటి స్థలాన్ని వారు స్వాధీనం చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులంతా పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు.

# టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో వృద్ధాశ్రమంలో నిత్యావసరవస్తువుల పంపిణీ



**గజ్వేల్ మార్చి 24 (నగరనిజం న్యూస్ )హెయిల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పెద్దతుప్రాన్ లోని వృద్ధుల గృహాన్ని సందర్శించి, వృద్ధాశ్రమంలో ఉన్న నిత్యావసరాలు పంపిణీ చేశారు. హెయిల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్, ఫౌస్టినా ఫౌండేషన్ చైర్‌పర్సన్ మరియు వ్యవస్థాపకురాలు డాక్టర్ జ్యోతి కాకుమానుఅన్ని ఛారిటీ సభ్యులు పాల్గొన్నారు.**

# ఫలించిన న్యాయపోరాటం..





- సొంత భూమిని పంచాయతీకి ఇచ్చారు...ప్రత్యామ్నాయ భూమి కోసం పోరాటం చేస్తున్నారు
- గ్రామపంచాయతీ కేటాయించిన ప్రత్యామ్నాయ స్థలం హక్కుల కోసం 23 ఏళ్లుగా న్యాయపోరాటం చేస్తున్న బాధితులు
- ఫలించిన బాధితుల న్యాయ పోరాటం
- బాధితులకు అనుకూలంగా న్యాయస్థానం తీర్పు
- పార్కు స్థలం పేరుతో బాధితులకు మోకాలడ్డుతున్న కాలనీవాసులు
- శంషాబాద్ బృందావన్ కాలనీలో ఘటన

రాజేంద్రనగర్, మార్చి 24(నగరనిజం ప్రతినిధి):లక్షలాది రూపాయల విలువ చేసే సొంత భూమిని ప్రజా ప్రయోజనాల రీత్యా గ్రామపంచాయతీకి అప్పగించారు.... ప్రత్యామ్నాయంగా మరో చోట కమ్యూనిటీ స్థలాన్ని బాధితులకు అప్పగించింది గ్రామపంచాయతీ పాలకవర్గం. బట్... అది కమ్యూనిటీ స్థలం కాదు పార్కు స్థలం అంటూ కొందరు కాలనీవాసులు బాధితులకు అడుగడుగునా మోకాలడ్డడంతో స్థలం పై హక్కుల కోసం 23 ఏళ్లుగా బాధిత కుటుంబం న్యాయ పోరాటం కొనసాగిస్తోంది. అయితే న్యాయస్థానం బాధితుల మొరను ఆలకించడంతో 23 ఏళ్ల న్యాయపోరాటం ఫలించినట్లయింది. బాధిత కుటుంబానికి అనుకూలంగా న్యాయస్థానం తీర్పు ఇచ్చినప్పటికీ గ్రామపంచాయతీ కేటాయించిన స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి బాధిత కుటుంబం అడుగడుగునా ఇబ్బందులు పడుతోంది. వివరాల్లోకి వెళితే.... బాధితులు చింతల రామకృష్ణ, చింతల లక్ష్మణ్ కథనం ప్రకారం వివరాలు, పూర్వాపరాలు ఇలా ఉన్నాయి....రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ గ్రామానికి చెందిన చింతల రామకృష్ణ కుటుంబానికి గ్రామపంచాయతీ భవనం సమీపంలో 400 గజాలకు పైగా స్థలం ఉంది. అయితే ఈ స్థలం పక్కనే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహిళా మండలి భవనాన్ని నిర్మించారు. ఈ నేపథ్యంలో 2001 సంవత్సరంలో అప్పటి శంషాబాద్ సర్పంచ్ దివంగత పిల్లన గ్రోవిల లక్ష్మీబాయి సారథ్యంలోని పాలకవర్గం ప్రజా ప్రయోజనాల రీత్యా మహిళా మండలి సమీపంలో చింతల రామకృష్ణ కుటుంబానికి చెందిన 400 గజాలపైగా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ప్రత్యామ్నాయంగా శంషాబాద్ బృందావన్ కాలనీ లోని 173,174 లో గల కమ్యూనిటీ స్థలాన్ని బాధిత కుటుంబానికి మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం కూడా ఆమోదించింది. ఈ మేరకు గ్రామపంచాయతీ అధికారులు తమకు ప్రత్యామ్నాయంగా మంజూరు చేసిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చినట్లు బాధితులు సోమవారం నాడు మీడియా తెలిపారు. ఈ మేరకు తమకు గ్రామపంచాయతీ ప్రత్యామ్నాయంగా మంజూరు చేసిన ప్లాటులో ఇంటి నిర్మాణానికి సంబంధించి గ్రామ పంచాయతీ ద్వారా డోర్ నెంబర్ కూడా మంజూరు అయిందని, దీనికి సంబంధించి తాము టాక్స్ కూడా చెల్లించడం జరుగుతోందన్నారు.అయితే బృందావన్ కాలనీకి చెందిన కొందరు కాలనీ అసోసియేషన్ పేరుతో గ్రామపంచాయతీ తమకు ప్రత్యామ్నాయంగా మంజూరు చేసిన 173,174 ప్లాట్లు పార్కు స్థలంగా పేర్కొంటూ గడిచిన 20 ఏళ్లుగా తమకు అడుగడుగునా ఇబ్బందులు సృష్టిస్తున్నారని వారు వివరించారు.ఈ నేపథ్యంలో కాలనీ అసోసియేషన్ సృష్టిస్తున్న ఇబ్బందులపై తాము 2001-2002 లో జిల్లా కోర్టు ను ఆశ్రయించడం జరిగిందన్నారు. అయితే జిల్లా కోర్టు లో తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని వారు పేర్కొన్నారు. ఆ తర్వాత గడిచిన 23 ఏళ్లుగా బృందావన్ కాలనీకి చెందిన తమ ప్రత్యర్థుల పై తాము జిల్లా కోర్టు నుండి మొదలుకొని హైకోర్టు వరకు న్యాయపోరాటం కొనసాగించినట్లు బాధితులు చింతల రామకృష్ణ, చింతల లక్ష్మణ్ మీడియాకు వివరించారు. అయితే తాము చేసిన న్యాయ పోరాటం ఫలించడంతో 2024 నవంబర్ లో హైకోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు వారు వెల్లడించారు.జిల్లా కోర్టుల నుండి మొదలుకొని హైకోర్టు లో సైతం తీర్పు తమకు అనుకూలంగా వచ్చిన నేపథ్యంలో గ్రామపంచాయతీ ద్వారా తమకు మంజూరైన స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తే బృందావన్ కాలనీకి చెందిన తమ ప్రత్యర్థులు అదే పనిగా అడ్డుకుంటున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. రాజకీయ పలుకుబడితో అధికారులపై ఒత్తిడి తెస్తూ ఇబ్బందులు సృష్టిస్తున్నారని బాధితులు చింతల రామకృష్ణ, చింతల లక్ష్మణ్ వాపోయారు.ఈ నేపథ్యంలో తాము శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ తో పాటు ఆర్.జీ.ఐ.ఏ పోలీసులను ఆశ్రయించి రక్షణ కోసం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

**• మేము పార్కు స్థలాన్ని కబ్జా చేయలేదు -చింతల రామకృష్ణ**

శంషాబాద్ బృందావన్ కాలనీలో కాలనీవాసులు ఆరోపిస్తున్నట్లుగా తాము పార్కు స్థలాన్ని కబ్జా చేయలేదని బాధితుడు చింతల రామకృష్ణ స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల రీత్యా శంషాబాద్ లో 2001 లో తమ కుటుంబానికి చెందిన స్థలాన్ని గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకుందని, దానికి ప్రత్యామ్నాయంగానే బృందావన్ కాలనీ లోని 173,174 ప్లాట్లకు సంబంధించిన కమ్యూనిటీ స్థలాన్ని గ్రామపంచాయతీ అధికారులు తమకు కేటాయించారని వారు గుర్తు చేశారు. అధికారులు కేటాయించిన దాని ప్రకారమే తాము స్థలాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అయితే కాలనీకి చెందిన కొందరు రాజకీయ పలుకుబడితో ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకుంటూ ఇబ్బందులు సృష్టిస్తున్నారని బాధితులు చింతల రామకృష్ణ, చింతల లక్ష్మణ్ వాపోయారు.

# ఘనంగా భగత్ సింగ్ 94 వ వర్ధంతి



రాజమండ్రి మార్చ్ 24 (నగర నిజం న్యూస్ ) ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర కన్వీనర్ పల్లి సురేష్ అధ్యక్షతన రఘుదేవపురం లో ఘనంగా భగత్ సింగ్ 94 వ వర్ధంతి జరిగినది .ఈ సందర్భంగా కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు. భరతదేశ విముక్తి కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరుడు షహీద్ భగత్ సింగ్ 94 వర్ధంతి ని పురస్కరించుకుని రాజు గురు, సుఖదేవ్ ల సంస్మరణ కార్యక్రమాన్ని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. 2025, మార్చి-23 న రాజమండ్రి, సీతానగరం, రఘుదేవపురంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ హరిబాబు, ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ-(విముక్తి)) రెండు తెలుగు రాష్ట్రాల నాయకురాలు పి.సునీత, ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి మరియు పివైఎల్ గద్దె విజయ్ పాల్గొని ప్రసంగించారు. నూనూగు మీసాల లేత వయస్సులో దేశం కోసం తమను తాము ఆత్మ బలిదానం చేసుకున్న విప్లవ వీర కిషోరుల త్యాగాలను నేటి విద్యార్థి, యువకులు అలవర్చుకొని, మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించి, దేశ ప్రజాల విముక్తితో పాటు విదేశీ బానిస సంకెళ్ళను తెటంచడానికి గదర్ పార్టీని ఏర్పాటు చేసి, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. దేశ సంపూర్ణ విముక్తి కోసం పోరాడుతున్న క్రమంలో పార్లమెంట్ సమావేశాల్లో కుట్ర జరుగుతుందని తెలుసుకొనన్న భగత్ సింగ్, బటు కేశవదత్తుతో కలిసి ప్రాణహాని తలపెట్టని పొగబాంబును విసిరి బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన గొప్ప పోరాట యోదులని కొనియాడారు. యావత్తు దేశ ప్రజానీకానికి తెలియచెప్పేందుకే ఇలాంటి సాహసోపేతమైన చర్యకు పాల్పడ్డారని అన్నారు. విప్లవ వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లపై తెల్లదొరలు తమ కుట్రలతో తప్పుడు కేసులకు గురిచేసి, ఉరిశిక్ష లతో వారి ప్రాణాలను తీశారని గుర్తుచేశారు. ఒక తెల్లోడువెళ్ళిపోయి, మరో నల్లవాడు అధికారం చేపట్టినప్పటికి ఈ దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు కాదని గొంతెత్తి నినదించారని అన్నారు. జెండాలు మారాయి, టోపీలు మారాయి దోపిడీ మాత్రం యదావిదిగా కొనసాగుతున్నదని అన్నారు. దేశ సంపదలు ఈ దేశ ప్రజలకే చెందాలని, విదేశీ వస్తువులను తిరస్కరించి, ఈస్టు ఇండియా కంపెనీ పాలనను తరిమికొట్టాలని పిలుపునిస్తూ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని రాజీలేని పోరాటాలు చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిని ప్రతిఒక్కరు అందుకోవాలని కోరారు. వారి త్యాగాలను, ఆశయాలను, లక్ష్యాలను మరింత ముందుకు తుసుకెళ్ళేందుకు పాటుపడుదామని ప్రతిన బూనారు. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు విదేశీ, స్వదేశీ బడా కార్పొరేట్ కంపెనీల దోపిడీ కోసం మధ్య భారతదేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను ఎదురు కాల్పులల్లో చంపడం లాంటి దుర్మార్గమైన చర్యలు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మిణీయ మతతత్వ ఉన్మాద భావజాలతో బిజెపి హిందుత్వ శక్తులు చేపడుతున్న విద్వేష రాజకీయ చర్యలను బలంగా తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. కులం, మతం, ప్రాంతీయ తత్వాలతో దేశ ప్రజలలో విష సంస్కృతిని పెంచి, రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా అమరులు షహీద్ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవులు చూపిన దారిలో పౌర ప్రజాస్వామిక హక్కులకోసం, ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేయాలని, శాంతియుత వాతావరణం నెలకొల్పేలా తగిన చర్యలు కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సంఘటితంగా పోరాడాల్సిన అవసరం నేడు సామాజిక బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. బడా భూర్జువా, భూస్వామ్య, సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుదామని నినదిస్తూ సభ అనంతరం కొవ్వొత్తులతో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు ఘన నివాళులు అర్పించారు.

# ఒకే ఇంట్లో ఇద్దరు అమ్మాయిలు సీఏ పూర్తి..



హైదరాబాద్ మార్చి 24 (నగరనిజం న్యూస్ ) కాచిగూడ డివిజన్లోని చెప్పల్బజార్లో ఒకే ఇంట్లో ఇద్దరు అమ్మాయిలు సీఏ చదువును పూర్తి చేసి పట్టాలను అందుకున్నారు. వివరాల్లోకి వెలితే.... కాచిగూడ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎల్.రమేశ్, విజయ దంపతుల మొదటి కుమార్తె ఎల్.మోనా(2022). రెండవ కుమార్తె ఎల్. కేతకి(2024) ఈ ఇద్దరు కూతుళ్ళు నగరంలోని తపస్య కళాశాలలో చార్టర్ అకౌంట్ చదువును పూర్తి చేసి పట్టాను అందుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన కాన్వోకేషన్ కార్యక్రమానికి వెళ్లి సీఏ పట్టాలను అందుకున్న ఎల్.మోనా, ఎల్.కేతకిలను తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా తపస్య కళాశాల వ్యవస్థాపకుడు, బోర్డు ఆప్ స్టడీస్ వైస్ చైర్మన్ ముప్పాల శ్రీధర్ చేతుల మీదుగా ఎల్.కేతకి సీఏ పట్టాను అందుకుంది.

# జలమే జీవం..జలమే బలం



**• భూగర్భ శాస్త్ర నిపుణులు, ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు**

చౌటుప్పల్ మార్చి 24 (నగరనిజం న్యూస్ ) చౌటుప్పల మున్సిపాలిక కేంద్రంలోని పాలకుర్తి శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులకు జలమే జీవము అను అంశంపై అవగాహన సదస్సు అనంతరం విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాలకుర్ల శివ య్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకూర మురళి గౌడ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భూగర్భ శాస్త్ర నిపుణులు మరియు ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ జన్... జాన్వర్.. జంగిల్ ఈ మూడింటి మనుగడ జలముతో ముడిపడి ఉన్నదని తెలిపారు. ఏటా సగటున 12 అడుగుల నీటిమట్టం పడిపోతుంది. ముఖ్యంగా మన ప్రాంత భూగర్భంలో వందల మీటర్ల వరకు గ్రానైట్ రాళ్లు ఉండుటవలన ఆ రాళ్లలోని ఫెల్స్పార్, ఫ్లోర్స్పార్ ఖనిజలవనాలు నీటిలో కరుగుట వలన మన త్రాగు నీటిలో సాగునీటిలో ఫ్లోరిన్ శాతము పెరుగుట వలన అనేక అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడుచున్నవి. ఆక్సిజన్ హైడ్రోజన్ అణువులని కలిపి చుక్క నీటిని కూడా తయారు చేయలేము. ప్రతి నీటి బొట్టు ని బంగారంగా పొదుపు చేయడమే మన ముందు ఉన్న కర్తవ్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మురళి గౌడ్ గారు మాట్లాడుతూ నీరు కలుషితం కావడం వలన అనేక రకాల వ్యాధులు సోకేటువంటి ప్రమాదము పొంచి ఉన్నది. నీటిని పొదుపుగా వాడడమే కాకుండా స్వచ్ఛత చెడకుండా చూసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తమ అభిప్రాయములను తెలియపరుస్తూ నీటిని పొదుపుగా ఉపయోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఆ తర్వాత క్విజ్ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. క్విజ్ పోటీలో ప్రథమ బహుమతి జి సుబ్రహ్మణ్యం జి చరణ్ కుమార్ వి వినోద్ బి విగ్నేష్ మరియు ద్వితీయ బహుమతి ఎండి నాజ్మ, పి ప్రియాంక, ఎం హరిప్రియ, కే సింధు మరియు తృతీయ బహుమతి బి భరత్ కుమార్ జి శివ వి సాయి ఎస్కే ఇమ్రాన్.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాంబాబు గారు ఉపాధ్యాయులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర వీరప్ప దేవస్థానంకు 1 లక్ష 27వేల 116 రూపాయల విరాళం అందజేసిన సామాజికవేత్త,డాక్టర్ వెంకట్రాములు



మార్చి 24,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన శ్రీశ్రీశ్రీ సద్గురు ఈశ్వరవీరప్పయ్య స్వామి దేవస్థానం నందు శివాలయం మరియు వీరప్పయ్య స్వామి గర్భగుడి శిఖరముల పునర్నిర్మాణం పనులు చేస్తున్నారు.ఈ పునర్నిర్మాణ పనుల కోసం సామాజికవేత్త,మాజీ ఎంపీటీసీ,డాక్టర్ ఉస్కిల్ల వెంకట్రాములు తమ తల్లిదండ్రులు అయినా ఉస్కిల్ల అనంతమ్మ,ఉస్కిల్ల లొడ్డ వెంకటయ్య జ్ఞాపకార్థం తమ వంతు గా 1,27,116/-(ఒక లక్ష ఇరవై ఏడు వేలనూట పదహారు రూపాయలు )విరాళంను ఆలయ అర్చకులు నాగరాజు స్వామికి ఇవ్వడం జరిగింది.విరాళం అందజేసిన సామజికవేత్త,మాజీ ఎంపీటీసీ,డాక్టర్ ఉస్కిల్ల వెంకట్రాములు మరియు ధర్మపత్ని శ్రీమతి ఉస్కిల్ల పద్మ కుటుంబ సభ్యులను ఆలయ అధికారులు,భక్తులు మరియు దేవరకద్ర పట్టణ ప్రజలు అభినందించారు.

# సేవాభావంతో పని చేసినప్పుడే సమాజంలో గుర్తింపు

**• ఎమ్మెల్సీ మధుసూదనాచారి**



హైదరాబాద్ మార్చి 24 (నగరనిజం న్యూస్ ): సేవా భావంతో ప్రజల కోసం పనిచేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఆ దిశగా నేటి యువత మానవతా దృక్పథంతో ముందుకు రావాలని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారిపిలుపు నిచ్చారు. లెజెండ్ సోషల్ సర్వీసెస్, కల్చరల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలను కాచిగూడ హెూటల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధుసూదనాచారి హాజరై వివిధ రంగాల్లో సేవలందించి, రాణించిన మహిళలకు విశిష్ట ఉగాది పురస్కారాలు అందజేశారు. అందులో పేద, మధ్యతరగతి ప్రజలకు అనునిత్యం సేవలు అందించినందుకు గాను నిర్మల అంజు ముది రాజ్కు నంది అవార్డును ఎమ్మెల్సీ అందజేశారు. కార్యక్రమంలో లెజెండ్ సోషల్ సర్వీ సెస్ కల్చరల్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ మూర్తి, గంగాధర్, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# -రిజిస్ట్రేషన్ పత్రాలు చూపిస్తే తమకు అభ్యంతరం లేదు- శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు





- కమ్యూనిటీ స్థలాన్ని మంజూరు చేసే అధికారం పంచాయతీ పాలకవర్గానికి లేదన్న కమీషనర్
- అధికారులు రిజిస్ట్రేషన్ చేస్తే చెల్లుబాటు అవుతుందని స్పష్టీకరణ

రాజేంద్రనగర్, మార్చి 24(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బృందావన్ కాలనీలో వివాదాస్పద కమ్యూనిటీ స్థలం కేటాయింపు వ్యవహారంపై మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు స్పందించారు. ప్రజా ప్రయోజనాల రీత్యా ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూమిని గ్రామపంచాయతీ పాలకవర్గం స్వాధీనం చేసుకున్నప్పటికీ నిబంధనల ప్రకారం ప్రత్యామ్నాయంగా కమ్యూనిటీ స్థలాన్ని కేటాయించే అధికారం పాలకవర్గానికి లేదని సుమన్ రావు స్పష్టం చేశారు. మరోవైపు ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపులకు సంబంధించి సంబంధిత ప్రభుత్వాధికారులు (అప్పటి గ్రామ పంచాయతీ కార్యదర్శి) బాధితులకు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేస్తే అందుకు సంబంధించిన దస్తావేజులు చూపిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన స్పష్టం చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బృందావన్ కాలనీలో ప్లాట్ నంబర్లు 173,174 లోని కమ్యూనిటీ స్థలాన్ని చింతల రామకృష్ణ కుటుంబానికి గతంలో గ్రామపంచాయతీ కేటాయించిన వ్యవహారం వివాదాస్పదంగా మారింది. అయితే ఈ వ్యవహారంపై న్యాయస్థానం బాధిత కుటుంబానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో దీనిపై మీడియా ప్రతినిధులు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు ను వివరణ కోరారు. అయితే ప్రజా ప్రయోజనాల రీత్యా 2001 లో అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం చింతల రామకృష్ణ కుటుంబానికి సంబంధించిన 400 గజాలకు పైగా స్థలాన్ని స్వాధీనం చేసుకున్న మాట వాస్తవమేనని ఆయన అంగీకరించారు. ఇందుకు సంబంధించి ప్రత్యామ్నాయంగా బాధితులకు బృందావన్ కాలనీలో కమ్యూనిటీ స్థలాన్ని కేటాయిస్తూ తీర్మానాన్ని ఆమోదించిన విషయం వాస్తవమేనని కమీషనర్ సుమన్ రావు అంగీకరించారు. అయితే లక్ష్మీబాయి తరువాత ఆమె స్థానంలో రాచమల్ల సిద్దేశ్వర్ శంషాబాద్ సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టారని కమిషనర్ వివరించారు. ఈ నేపథ్యంలో చింతల రామకృష్ణ కుటుంబానికి బృందావన్ కాలనీలో స్థలాన్ని మంజూరు చేస్తూ గత పాలకవర్గం చేసిన తీర్మానాన్ని సిద్దేశ్వర్ సారథ్యంలోని పాలకవర్గం రద్దు చేస్తూ తీర్మానం ఆమోదించినట్లు కమీషనర్ సుమన్ రావు వెల్లడించారు. దీనిపై బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో సిద్దేశ్వర్ సారథ్యంలోని గ్రామపంచాయతీ పాలకవర్గం చేసిన రద్దు తీర్మానాన్ని న్యాయస్థానం కొట్టివేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో బాధితులకు గ్రామపంచాయతీ పాలకవర్గం స్థలాన్ని మంజూరు చేస్తూ తీర్మానం చేయడం కాకుండా సంబంధిత అధికారులు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుందని, ఒకవేళ పంచాయతీ అధికారులు రిజిస్ట్రేషన్ చేస్తే అందుకు సంబంధించిన ఆధారాలు సమర్పించాలని ఆయన బాధితులకు సూచించారు. స్థలం మార్పిడికి సంబంధించిగ్రామపంచాయతీ అధికారులు చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేస్తే అది చెల్లుబాటు అవుతుందని, అప్పుడు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కమీషనర్ సుమన్ రావు స్పష్టం చేశారు.బాధితులు ఆధారాలు సమర్పించకపోతే కాలనీవాసులు పార్కు స్థలం పేరుతో అడ్డంకులు సృష్టిస్తూనే ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

25 మంగళవారం,మార్చి,2025

# డాక్టర్ల నిర్లక్ష్యం

## గర్భిణీ అవమానం: ముగ్గురు వైద్యులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




చౌటుప్పల్, మార్చి 24 (నగరనిజం): చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి ముగ్గురు డాక్టర్లపై జవ్వాజీ సాత్విక అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన సాత్విక తన రెండవ ప్రసవం కోసం చౌటుప్పల్‌లో ఉన్న తన తల్లి ఇంట్లో ఉండేది. 6వ నెల నుంచే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకుంటూ వచ్చింది. అయితే, ఆసుపత్రిలో టీవీ స్కాన్‌లో స్పష్టత లేకపోవడంతో డాక్టర్ అలివేలు తన ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి రూ. 2 వేలు తీసుకొని మరోసారి స్కాన్ చేయించింది. మార్చి 12న ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్న సాత్వికకు అన్ని పరీక్షలు సజావుగా ఉన్నాయని వైద్యులు తెలిపారు. మార్చి 13న డెలివరీ కోసం రమ్మని సూచించడంతో, ఆమె ఆసుపత్రికి వెళ్లింది. అక్కడ డాక్టర్ అలివేలు, డాక్టర్ శిల్ప, డాక్టర్ దేవేందర్ ఆమె పేదరికాన్ని ఎత్తిచూపుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో కాకుండా ప్రైవేట్ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకోవాలని సూచించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు లేవని చెప్పినప్పుడు డాక్టర్ అలివేలు కోపంగా స్పందిస్తూ, "నీ దగ్గర డబ్బులు లేకపోతే చనిపోవాలా?" అంటూ అవమానించారని, అనంతరం పరీక్షించి, "నీ గుండె వేగంగా కొట్టుకుంటోంది. మేము ఆపరేషన్ చేస్తే నువ్వు చనిపోతావు, తల్లి లేదా బిడ్డ భద్రతకు హామీ ఇవ్వలేం," అని బెదిరించినట్లు సాత్విక ఆరోపించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కుటుంబసభ్యులు ఆసుపత్రి వద్ద ప్రశ్నించగా, వారిని బలవంతంగా బయటకు పంపించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడంతో అరగంటలోపే ఆమె ప్రసవం జరిగింది. తల్లి, బిడ్డ ఇద్దరూ సురక్షితంగా ఉన్నారు. సామాజిక బాధ్యతను విస్మరిస్తూ గర్భిణీ స్త్రీలను అవమానించడం, ప్రైవేట్ ఆసుపత్రులకు పంపించడంపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సాత్విక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## దామరచేడ్‌లో..ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**అభివృద్ధి ప్రదాత సిఎం రేవంత్ రెడ్డి**

**బషీరాబాద్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 24:బీసీలకు 42శాతంరిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషే కం నిర్వహించారు. అనంతరం పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ.. అనేక రంగాలలో అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనదక్షులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ కొనిగిరి నర్సిములు, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీశైలం, రాజవర్ధన్ రెడ్డి , శ్రీకాంత్, అంజీలప్ప, కిష్టప్ప, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల ద్వారానే విముక్తి సీపీఐ(ఎం)



ఇబ్రహీంపట్నం, మార్చి 24 ( నగరనిజం ) : ప్రజా పోరాటాల ద్వారానే పీడిత ప్రజలకు దోపిడీ పీడనల నుండి విముక్తి జరుగుతుందని, కామ్రేడ్ భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు ఎస్.చందూనాయక్, మంతన్ గౌరెల్లి మాజీ ఎంపీటీసీ, మండల కమిటీ సభ్యులు కే.తావునాయక్ లు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కామ్రేడ్ భగత్ సింగ్ చిన్నప్పటి నుంచి లౌకిక భావాలతో విస్తృతమైన ప్రజా పోరాటాల ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కులం మతం ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరినీ సంఘటితం చేసి పోరాడారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్ర వక్రీకరణలు విభజన విద్వేష రాజకీయాలతో బ్రిటిష్ వారిని మించి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కామ్రేడ్ భగత్ సింగ్ ఆశయాలకు భిన్నంగా పాలన నడిపించడమే కాకుండా మళ్లీ కామ్రేడ్ భగత్ సింగ్ వారసులం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్య విస్తృత ప్రజా ఉద్యమాల ద్వారా స్వాతంత్రోద్యమ కాంక్షను పెంచారని అన్నారు. ప్రజా పోరాటాలు వ్యక్తితో ప్రారంభమై ఒక వ్యక్తితో ముగిసేవి కాదని సమాజంలో దోపిడీ, పీడన ఉన్నంతవరకు పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్న కామ్రేడ్ భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న శ్రమ దోపిడి పీడనలకు, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా యువత ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద యుద్ధాల దోపిడీ పీడన నుండి మానవజాతి సామాజిక వ్యవస్థను నెలకొల్పడమే అంతిమ లక్ష్యంగా జీవితాంతం పోరాడిన కామ్రేడ్ భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజల పక్షాన చివరిదాకా సీపీఎం పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మంతన్ గౌరెల్లి శాఖ కార్యదర్శి కందుల శ్రీరాములు, నాయకులు బట్టు జంగయ్య, సభావత్ రవి, కే.కుమార్, రంగమ్మ, కిషన్, లక్ష్మ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## యువత భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి**

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్**

**ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు**



ఇబ్రహీంపట్నం, మార్చి 24 ( నగరనిజం ) : యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్ అన్నారు. భగత్ సింగ్ 94 వ వర్ధంతిని పురస్కరించుకొని అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరికంభాన్ని ముద్దాడిన యువ కిషోరం భగత్ సింగ్ అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. దేశానికి సంపూర్ణ స్వతంత్ర్యం కావాలని అందరినీ కూడు, గూడు, నీడ, విద్య, వైద్యం అందరికీ అందాలని వాటికోసం పోరాటం చేసిన గొప్ప మహనీయుడు భగత్ సింగ్ అని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన విప్లవ వీరులు భగత్ సింగ్ అన్నారు. నేటి యువత డ్రగ్స్,గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత డ్రగ్స్,గంజాయికి దూరంగా ఉండాలన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాడాలన్నారు. భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి ఈ.నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు గుండె శివకుమార్, నాయకులు ప్రణయ్, విశాల్, నాగేష్, పాషా, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయిన బాధ్యులకు న్యాయం చేయాలి

- గత ప్రభుత్వం మూడు లక్షల రూపాయల ప్రొసీడింగ్లు అందజేసిన అప్పటికి నేటి ప్రభుత్వాలు ఆర్థిక సాయం అందజేయాలి.
- కాన్స్టెన్సీ ఇంచార్జ్, కలెక్టర్, మంత్రుల దృష్టికి సమస్య తీసుకెళ్లాం.
- మరల సమస్యను మంత్రిలు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తాం అంటున్న రోడ్డు విస్తరణ బాధితులు.



మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్ : రోడ్డు విస్తరణలో భూములు స్థలాలు ఇళ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు గత ప్రభుత్వం మూడు లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీలు మనోహరాబాద్ గ్రామానికి చెందిన 13 మందికి ప్రొసిడింగ్లు అందజేయడం జరిగిందని, అంతలోనే ప్రభుత్వం మారడంతో కొన్ని రోజుల క్రితం మంత్రి పొన్నం ప్రభాకర్ బాధితులు గోడు విన్నవించుకోవడం జరిగింది . మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు దృష్టికి ప్రజావాణిలో తీసుకెళ్లారు. కలెక్టర్ బాధితులతో మాట్లాడుతూ ఎంక్వయిరీ చేసి బాధితులకు న్యాయం జరిగేటట్టు చూస్తానని ప్రజావాణిలో తెలిపారు. ప్రజావాణిలో పాల్గొన్న రోడ్డు విస్తరణ బాధితులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, సీనియర్ జర్నలిస్ట్ శివ గౌడ్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఇమాంపురం వెంకటేష్ గౌడ్, ఇమాపురం రవికుమార్ గౌడ్, ఇమాపురం వీరేష్ గౌడ్, పొట్టి పుల్లయ్య గౌడ్, పొట్టి దశరథ గౌడ్, ర్యకాల దస్తగిరి గౌడ్, పొద్దుటూరు మల్లేష్, సాకలి కిష్టయ్య, హౌసుల వెంకటేష్, పాశం పాపయ్య, పాశం ముత్యాలు, ఎండి సంయుద్దీన్, నాగుల నరసవ్వ , సాకలి కిష్టయ్య రోడ్డు విస్తరణ బాధితులు త్వరలోనే మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తామని బాధితులు మీడియాతో తెలిపారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



చౌటుప్పల్ మార్చ్ 24 (నగర నిజం) : చౌటుప్పల్ స్థానిక శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి దేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేక సహస్రనామ పుష్పార్చన కార్యక్రమం ధ్వజారోహణం హెూమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నసంతార్పనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి దేవాలయ అధ్యక్షులు నాగిల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, సభ్యులు ఎలక రాజు నాగరాజు, చింతల ప్రభాకర్ రెడ్డి,కానుగు శేఖర్ ముదిరాజ్,బత్తుల శ్రీశైలం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్ గుప్తా, ఉష్కాగుల శ్రీనివాస్, ఆరుట్ల లింగస్వామి,నకరికంటి శ్రీశైలం,ఉదరి యాదయ్య, నల్ల గణేష్,బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఊదరి మారయ్య, గట్టు పవన్, చెవ్వగొని మహేష్ గౌడ్, బాల్యం వెంకటాచలపతి, చిక్క నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి దాతలు విరాళం

- బుగ్గోనిగూడ మాజీ సర్పంచ్ నిలమ్మ రాజు రూ. 50 వేలు..
- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండి బుచ్చయ్య కుమారుడు బండి రమేష్ రూ..111111..



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 24 నగర నిజం నందిగామ మండలం కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం పునర్నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి దాతలు విరివిగా ముందుకు వస్తున్నారు. అయ్యప్ప దేవాలయానికి తమ వంతు భక్తిగా విరాళాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువాలతో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్, చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ్ళ పాండయ్య, నందిగామ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, బండోనిగూడ మాజీ సర్పంచ్ జే కుమార్, మరియు బుయ్యని మల్లేష్ గౌడ్, తుమ్మల నరసింహ యాదవ్, వడ్ల శ్రీనివాస్ చారి, పెబ్బే సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐకాన్ అవార్డ్ అందుకున్న కరణం కార్తీక్ రావు

- అభినందనలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 24 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ మల్కాజిగిరిలో జరిగిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐకాన్ అవార్డ్ పొందిన కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కరణం కార్తీక్ రావు . పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ గౌడ్, సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సమాజ సేవా కార్యక్రమాలు చేయుటకు ఈ అవార్డ్ మరింత బాధ్యత ను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ రెడ్డి విష్ణుమూర్తి, మాదారం పరంధాములు గౌడ్, శ్రీకృష్ణ చారి, దాన షాప్ నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దలిత న్యాయవాదిని హత్య చేయడం అత్యంత దారుణం

- మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేపసీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి.

మహేశ్వరం, మార్చి 24, (నగరనిజం) :సీనియర్ ధలిత న్యాయవాది ఎర్రవాపు ఇజ్రాయిల్ ను అత్యంత దారుణంగా హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్, సీనియర్ ధలిత జర్నలిస్ట్ వత్తుల రఘుపతి తీవ్రంగా ఖండించారు. దళిత న్యాయవాదిని అత్యంత దారుణంగా హత్య చేయడంపై సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రోజురోజుకు న్యాయవాదులపై, జర్నలిస్టులపై హత్యలు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన చెందారు. లాయర్లు, జర్నలిస్టులపై హత్యలు దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చట్టం తేవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇజ్రాయిల్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పేదల పక్షాన న్యాయంగా ఉండేవారని ఆయన గుర్తు చేశారు. ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకి ఇటు సమాజానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న రాష్ట్రంలో లాయర్లకు, జర్నలిస్టులకు, దళితులకు రక్షణ కరువైందని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్ పై దాడికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎస్సీ వర్గీకరణకు సహకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరావునీ కలిసి అభినందించిన డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ,





● ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో మాదిగ ఉప కులాలకు సహకరించి అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలియజేసిన తుమ్మల నాగేశ్వరరావుని కలిసి ధన్యవాదాలు తెలియజేసిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ

ఖమ్మం : మార్చి 24, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : గౌరవనీయులు రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ను మినిస్టర్ కోటర్స్ జూబ్లీహిల్స్ లో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన మాదిగ సంఘాలనాయకులు . ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాటం చేసిన అమరులైన అమరుల త్యాగాల ఫలితం వర్గీకరణ . ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి , వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ యావత్ మాదిగ జాతి ప్రభుత్వానికి మద్దతు తెలియజేస్తుందని అన్నారు . గ్రామ గ్రామాన విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని కోరారు . ఈ కార్యక్రమంలో చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇటికల లత మాదిగ చర్మకారులసంఘం రాష్ట్ర అధ్యక్షులు కూసపాటి శ్రీనివాస్ మాదిగ కుక్కల వెంకటరమణ మాదిగ చిలపాక రమణ మాదిగ జంగం వెంకయ్య మాదిగ సగ్గుర్తి వంశీ మాదిగ సురేష మాదిగ తదితరులు పాల్గొన్నారు .

# కేలో ఇండియా జాతీయస్థాయి పోటీలలో తృతీయ బహుమతి సాధించిన పోడకంటి పవిత్ర చారి,



ఖమ్మం : మార్చి 24, ( నగర నిజం బ్యూరో ):ఛత్తీస్గఢ్ రాష్ట్రం బిలాంస్ పూర్ లో ఈనెల మార్చి 20వ తారీకు నుండి 23వ తారీకు వరకు జరిగిన కేలో ఇండియా సీనియర్ ఉమెన్స్ జాతీయ స్థాయి ఉషు లీగ్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలకు ఖమ్మం జిల్లా నుండి సర్దార్ పటేల్ స్టేడియం కు చెందిన పడకంటి పవిత్ర చారి తెలంగాణ రాష్ట్రం జట్టు తరపున పాల్గొని జాతీయ స్థాయిలో తృతీయ బహుమతి (బ్రౌన్జ్ మెడల్ )వరసగా మూడవసారి కూడా కైవసం చేసుకోవడం జరిగింది. పవిత్ర చారి ఖమ్మం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రం భారతదేశం నుండి జాతీయ అంతర్జాతీయ (నాన్ దావో )ఉషు క్రీడలలో అనేక పర్యాయాలు పాల్గొని పథకాలను సాధించడం జరిగిందనీ ఖమ్మం జిల్లా గౌరవ ప్రధాన కార్యదర్శి జాతీయ శిక్షణ అధికారి కోచ్ పరిపూర్ణ చారి తెలిపారు. జాతీయస్థాయిలో తృతీయ బహుమతి సాధించిన పవిత్ర చారి నీ ఖమ్మం జిల్లా యువజన మరియు క్రీడల అధికారి టి సునీల్ కుమార్ రెడ్డి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈ నెల 26న 148 వాహనాల వేలం పాట



● జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 నగర నిజం:ఈ నెల 26వ తేదీన జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (డిటిసి) లో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాల వేలం పాట వేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలియజేశారు. వికారాబాద్ జిల్లా పోలీస్ స్టేషన్ల పరిధిలలో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాలను సేకరించి డిటిసి లో డాంప్ చేయడం జరిగింది. ఇట్టి వాహనాలను ఈ నెల 26 వ తేదీన జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం(డిటిసి) బహిరంగ వేలం వెయ్యడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.ఈ వాహనాలలో ఏదైనా వాహనంపై ఎవరికైనా అభ్యంతరం, యాజమాన్య హక్కులు లేదా ఆసక్తి ఉంటే, వారు జిల్లా ఎస్పీ కి దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి వాహనాల వివరాలను జిల్లా పోలీస్ సోషల్ (Facebook,X,Whatsapp) మీడియాలో కూడా అందుబాటులో ఉంచడం జరిగింది అని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలియజేయడం జరిగింది.

# ప్రముఖ కవి రచయిత బుక్కా సత్యనారాయణకు

● నంది పురస్కారం ప్రధానం



ఖమ్మం : మార్చి 24, ( నగర నిజం బ్యూరో ):ప్రముఖ సాహితీవేత్త వికాస వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బుక్కా సత్యనారాయణకు సాహిత్యంలో నంది పురస్కారం లభించింది. వీరు రచించిన మట్టి మనుషుల మౌనం నివురు గప్పిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం తదితర పుస్తకాలను రచించి పలు సామాజిక అంశాలపై తన కలం ద్వారా ప్రజలలో చైతన్యం రగిలించిన బుక్కా సత్యనారాయణకు ఈ నెల 23 న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సర్వేజనా సుఖినోభవంతు సామాజిక సేవా సంస్థ నంది పురస్కారం ప్రధానం చేశారు.2009 నుంచి ప్రారంభమైన బుక్కా సాహితీ ప్రస్థానంలో 2017 లో హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో కవిత గానం చేసి అప్పటి ముఖ్యమంత్రి చేతుల మీదుగా సాహితీ పురస్కారాన్ని నగదు పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడలో నిర్వహించిన ఒకటి నుండి ఆరు ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అన్నింటిలో తన సాహితీ ప్రతిభతో పురస్కారాలను సొంతం చేసుకున్నారు.ప్రముఖ తెలంగాణ మహాకవి సాహితీ దిగ్గజం డాక్టర్ సి.నారాయణరెడ్డి గజల్ మాస్టారు ముమ్మారు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత గజల్ శ్రీనివాస్ మండలి బుద్ధ ప్రసాద్ గుత్తికొండ సుబ్బారావు జి వి పూర్ణచంద్రరావు చేతుల మీదుగా పలుమార్లు సాహితీ పురస్కారాలను అందుకుని జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారు. హైదరాబాద్ విజయవాడ ఒంగోలు భీమవరం రాజమండ్రి వరంగల్ విశాఖపట్నం ఖమ్మం కరీంనగర్ నిజామాబాద్ తదితర ప్రాంతాలలో జరిగిన సాహితీ సభలలో తన కవితలతో అందరిని చైతన్యపరిచారు. కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఆరవ ప్రపంచ మహాసభలో సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించారు.ఆ సభలో హైకోర్టు న్యాయవాది మరియు సుప్రీంకోర్టు మాజీ న్యాయవాది అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కొలకనూరు ఇనాక్ లక్ష్మీప్రసాద్ వారి చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు.వికాస వేదిక సాహితీ సంస్థ అధ్యక్షులుగా మునిసిపల్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుగా పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా సీనియర్ సిటిజన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా వివిధ సామాజిక అంశాలపై సేవలు చేయుట కరోనా సమయంలో వైద్య సేవలు మృతి చెందిన వారిని ఖననం చేయుట ఆపదలో ఉన్న వారిని రక్షించుట ఇలాంటి సామాజిక అంశాలపై సేవ చేస్తున్నారు.ప్రభుత్వం సాంస్కృతిక శాఖ వారు ఆధ్వర్యంలో చేపట్టిన సాహిత్య అంశాలపై కవిత శీర్షికలు చదివినందుకు ఖమ్మం జిల్లా కలెక్టర్లచే సన్మానాలు రసం ప్రశంసా పత్రాలు పొందారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో సూపర్డెంట్ గా పదవీ విరమణ చేసిన బుగ్గ సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర వహించారు. టీఎన్జీవోస్ నాయకుడిగా ఉద్యోగులకు తమ సంపూర్ణ సహకారాన్ని అందించి అందరికీ అందరి చేత ప్రశంసలు పొందారు.ఈ పురస్కారము అందుకోవటం పట్ల తోటి కవులు సాహితీ దిగ్గజాలు అయినా గౌరవనీయులు సాధనాల వెంకటస్వామి నాయుడు లెనిన్ శ్రీనివాస్ ఆంగోతు జయవాసు కొంపెల్లి రామయ్య ఆవుల వీరభద్రం ప్రకృతి ప్రేమికుడు సినీ గాయకుడు కవి రచయిత జయరాజు ప్రపంచ తెలుగు రచయితల మహాసభల కార్యదర్శి జివి పూర్ణచంద్ర గుత్తికొండ సుబ్బారావు, అవినిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ గాయకులు పాగి వెంకన్న గోవిందు పమ్మి రవి రెంటాల చిన్న హుస్సేన్ గాజుల భారతి గుర్రపు సత్యనారాయణ మందుల వీరభద్రం వేల శ్రీనివాస్ గరిడేపల్లి శోభనాద్రి ఎడవెల్లి శైలజ శ్రీనివాస్ తిరుమలగిరి సంధ్య యువ కవులు గుడిసే రాజశేఖర్ గుడిసె వంశీకృష్ణ భార్గవ్, జాషువా సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బువ్వా శ్రీనివాసరావు కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు పెద్దగంటి వెంకటయ్య రౌతు రవి మేడ శేషగిరి అక్షరాల తోవ నిర్వాహకులు విద్యావంతులు మేధావి వర్గం ఇతర సాహితీ సంస్థల వారు అభినందించారు.

# వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం.



ఖమ్మం : మార్చి 24, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ముజమిల్ ఖాన్ కి మహిళా సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది . మహిళలు ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని గ్రానైట్ వర్కర్స్ ఫ్యాన్సీ స్టోర్స్ టైలరింగ్ పూల కొట్టు బ్యాంగిల్ స్టోర్స్ ప్రైవేట్ టీచర్ బట్టల షాప్ ఇలా అన్నిచోట్ల మహిళలు పనిచేసుకుంటూ కుటుంబ జీవనం కొనసాగిస్తున్నారు . మహిళలకి ప్రధాన సమస్య ఆర్థిక ఇబ్బంది కనుక స్వయం ఉపాధి అవకాశాల్ని అర్హులైన మహిళకు ఇవ్వాలని కోరారు . కలెక్టర్ సానుకూలంగా స్పందించారు అర్హులైన మహిళలకి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో వీరనారీ సావిత్రిబాయి పూలే మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు పి.ఆర్ దేవి , జిల్లా నాయకులు కటకం వెంకటలక్ష్మి భూక్య మణి తిప్పర్తి రమ్య ఇనపనూరి నాగలక్ష్మి కామన అనంతలక్ష్మి వరద లలిత మండల్ భవాని కోటేశ్వరి అనిత తదితరులు పాల్గొన్నారు .

# కార్మికుల సమస్యల పరిష్కారనికై చలో హైదరాబాద్ విజయవంతం చేయండి: సిఐటియు

కొల్లాపూర్ మార్చి 24 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు. సుగ్రీవుడు ,యాదగిరి, మండల నాయకులు కసన్ తిరుపతయ్య లు మాట్లాడుతూ, గత తొమ్మిది నెలల నుండి వేతనాలు ఎస్టీవోలో జమ చేసిన చెక్కులు పాసుగాక పైనుండి నిధులు రాక ఆరు నుండి తొమ్మిది నెలల వరకు వేతనాలు బకాయి పడ్డాయని ఇట్టి వేతనాలపై అనేకమార్లు అధికారులు కలిసిన ధర్నాలు చేస్తేనే తప్ప వేతనాలు చెల్లిస్తున్నారు లేదంటే బకాయి వేతనాలు అలాగనే ఉంటున్నాయి ముఖ్యమంత్రి గారు స్వయంగా జనవరి 2025 నుండి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల వేతనాలు చెల్లిస్తామని ప్రకటన మార్చి నెల వచ్చినప్పటికీ అమలు గాని పరిస్థితి ఉంది రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల గత ఐదు సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్నాము రాష్ట్రంలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈనెల 25న చలో హైదరాబాదు కార్యక్రమం నిర్ణయించడం జరిగినది. మనకు బకాయి వేతనాలు వెంటనే చెల్లింపులు చేయాలని 51 జీవో సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కారో బార్ బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక స్టేటస్ ఇయ్యాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం చేయాలని అసెంబ్లీ లోనే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు రద్దు కొరకై నిర్ణయం చేయాలని వేతనాలు ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేయాలని స్వయంగా ముఖ్యమంత్రిగారే పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని కోరుతూ ఈనెల 25న రాష్ట్రంలో ఉన్న 60000 మంది పంచాయతీ ఉద్యోగ కార్మికులు ఇందిరా పార్కులో ఉదయం 11 గంటల వరకు చేరుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

# నాగోల్‌లో ఎమ్.ఏస్ క్రికెట్ అకాడమీ ఘనంగా ప్రారంభం





నాగోల్/మార్చి 24 (నగరనిజం ):నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి సుప్రభాత కాలనీలో వసంత్ విహార్ ఫంక్షన్ హాల్ సమీపంలోని భాష్యం బ్లూమ్స్ స్కూల్ పక్కన ఎమ్.ఏస్ క్రికెట్ అకాడమీ ఘనంగా ప్రారంభించారు.. క్రీడాప్రేమికుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ అకాడమీ ప్రారంభోత్సవంలో హెచ్.సి.ఏ. సెక్రటరీ విజయ ఆనంద్, ఫిట్నెస్ ట్రైనర్ రమాకాంత్, నాగోల్ సీఐ సూర్య నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం రిబ్బన్ కట్ చేసి అకాడమీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, క్రీడాకారులకు సమర్థవంతమైన శిక్షణ అందించేందుకు ఇలాంటి అకాడమీల ఏర్పాట్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. క్రీడా రంగంలో మెరుగైన అవకాశాలను అందించేందుకు, యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీసేందుకు ఎమ్.ఏస్ క్రికెట్ అకాడమీ ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. నాగోల్ ప్రాంతంలో క్రికెట్ అభ్యాసం కోసం సరైన వేదిక లభించడం సంతోషకరమని పేర్కొన్నారు.ఎం.ఎస్ అకాడమీ నిర్వాహకులు శ్రీధర్ రెడ్డి, మురళి కుమార్ మాట్లాడుతూ, తమ అకాడమీలో అనుభవజ్ఞులైన కోచ్ లతో టర్ఫ్ వికెట్ ట్రైనింగ్, బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్, డ్రిల్స్, ఫిట్నెస్ సెషన్స్, స్కిల్ డెవలప్మెంట్, ప్రొఫెషనల్ హెచ్.సి.ఏ కోచింగ్ వంటి అత్యాధునిక శిక్షణ అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాలురు, బాలికలకు సముచితంగా శిక్షణ ఇచ్చి, వారిని ప్రొఫెషనల్ స్థాయికి తీసుకెళ్లే దిశగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కోచ్ మురళి కుమార్, విజయ్ కృష్ణ, అఫ్జల్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు, క్రికెట్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అకాడమీ ప్రారంభానికి సంతోషం వ్యక్తం చేస్తూ, ఇక్కడి నుంచి మంచి ఆటగాళ్లు ఎదిగి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.





# దళిత న్యాయవాది దారుణ హత్య

● నేడు ఇజ్రాయిల్ స్వగ్రామంలో అంత్యక్రియలు





మహేశ్వరం మార్చ్ 24 (నగరనిజం)దళిత సీనియర్ న్యాయవాదిని అత్యంత దారుణంగా హత్య చేసిన సంఘటన కలకలం రేపింది, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మలూరు గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది ఎర్రవాపు ఇజ్రాయిల్ నగరంలోని తన ఇంటి సమీపంలో దారుణంగా హత్య చేయబడ్డాడు. ఇజ్రాయిల్ కుటుంబ సభ్యులు నివాసం ఉండే అపార్ట్మెంట్లో ఓ మహిళను అదే అపార్ట్మెంట్లో ఎలక్ట్రీషన్ గా పనిచేస్తున్న దస్తగిరి అనే వ్యక్తి నిత్యం లైంగికంగా వేధించడంతో సదరు మహిళా ఇజ్రాయిల్ ను సంప్రదించి తనను లైంగికంగా నిత్యం వేధిస్తున్నాడని ఇజ్రాయిల్ కు వివరించింది, దీంతో ఇజ్రాయిల్, దస్తగిరిని పలుమార్లు హెచ్చరించాడు. అయినా వినకపోవడంతో సదరు మహిళతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించాడు. దస్తగిరి పై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అవ్వడంతో కక్ష పెంచుకున్న దస్తగిరి సోమవారం ఉదయం ఇజ్రాయిల్ వ్యాయామం కోసం తన వాహనంపై వెళ్లడంతో మాటు వేసి ఇంటి సమీపంలో కత్తితో విచక్షణ రహితంగా దాడి చేయడంతో అక్కడికక్కడే కుప్పకూలాడు. స్థానికులు దగ్గర్లోని అపోలో ఆసుపత్రికి తరలించడంతో మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. అత్యంత దారుణంగా హత్య చేయబడ్డ ఇజ్రాయిల్ స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నేడు ఉదయం పదకొండు గంటలకు అంత్యక్రియలు జరుగుతాయి.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మూడు రోజుల క్రితం ఉరేసుకుని.. ఆత్మహత్యకు పాల్పడ్డ యువకుడు



ఖమ్మం : మార్చి 24,( నగర నిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మూడు రోజుల క్రితం ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి గ్రామానికి చెందిన డి.హరీష్ (32) అనే యువకుడు గత మూడు రోజుల క్రితం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కాగా సోమవారం సాయంత్రం ఇంట్లో నుంచి దుర్వాసన రావటంతో చుట్టు ప్రక్కల వారు అనుమానంతో కిటికిలో నుంచి చూడగా...ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడినట్లు కనిపించాడు.' శనివారం సాయంత్రం ఉరేసుకుని ఉండవచ్చునని స్థానికులు చెబుతున్నారు. ఆ రోజు ఉదయం అందరితో కలిసి ఉన్నాడు. తరువాత సాయంత్రం నుంచి కనిపించటం లేదని సమాచారం. ప్రస్తుతం ఇంట్లో సదరు యువకుడు మాత్రమే ఉంటున్నాడు. ఆత్మహత్య కు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# విలేఖరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా..ఎర్ర యాకన్న.



కూకట్పల్లి, మార్చి 24,(నగర నిజం ప్రతినిధి నగేష్) :కూకట్పల్లి నియోజకవర్గంలోని విలేకరుల సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు కృషి చేస్తానని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు.కూకట్పల్లి వివేకానంద నగర్ ప్రాంతంలోని వడ్డేపల్లి కమలమ్మ భవనంలో జరిగిన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేకరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ కార్యదర్శి నాగుల అంజిబాబు,జాయింట్ సెక్రెటరీ సుజాత,ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మి, మీడియా సెల్ ఇంచార్జ్ దుర్గాప్రసాద్, సభ్యులు రవీందర్ రెడ్డి, బెల్లం శంకర్, ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్, వినీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో తపంచ కలకలం


- రామోజీపేటలో అనుమానాస్పదంగా ఇద్దరి పట్టివేత..?



రాయికల్ టౌన్, మార్చి 24 (నగర నిజం): జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామోజీపేట గ్రామంలో తపంచ కలకలం రేపింది. గ్రామంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను స్థానికులు గమనించి వారిపై అనుమానం వ్యక్తం చేశారు.వారి కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతో గ్రామస్తులు వారిని నిలిపి పరిశీలించగా, వారి వద్ద నాటు తపంచ, బుల్లెట్ లభ్యమయ్యాయి. దీంతో అప్రమత్తమైన గ్రామస్థులు వారిని వెంటనే పోలీసులకు అప్పగించారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులు బీహార్‌కు చెందినవారిగా గుర్తించారు. అయితే వారు రామోజీపేటకు ఎప్పుడొచ్చారు? వారి వద్ద లభించిన తపంచ, బుల్లెట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? వీరు ఏమైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అడిగిన వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయించిన మున్సిపల్ కమిషనర్‌కు

- కృతజ్ఞతలు తెలిపిన వజ్రాల రమేష్



వనపర్తి జిల్లా: నగర నిజం, మార్చి వనపర్తి జిల్లా కేంద్రంలోని 24 వ వార్డులో గత కొన్ని రోజుల నుంచి వీధిలైట్లు పడకపోవడంతో బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రజానాయకుడు వజ్రాల రమేష్ సోమవారం నాడు మున్సిపల్ కమిషనర్ ను సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి 2 వీధిలైట్లు ఏర్పాటు కు చేయించిన మునిసిపల్ కమిషనర్ అడిగిన వెంటనే వీధిలైట్లకు స్పందించినందుకు వార్డ్ ప్రజలు తరపు నుండి కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపిన వజ్రాల రమేష్

# స్థానిక సంస్థల - మునిసిపల్ ఎన్నికల్లో మాదిగ,మాలలకు బిఆర్ఎస్ పార్టీ ప్రాధాన్యత కల్పించాలి

- తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ డిమాండ్



నాగర్ కర్నూలు జిల్లా: నగర నిజం మార్చి 24కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో ఉన్న ఏడు మండలాల్లో ఉన్న ప్రతి గ్రామపంచాయతీలో ఏ గ్రామంలోనైనా ఎస్సీ రిజర్వుడు ఉంటే కచ్చితంగా ఆ స్థానాన్ని జనాభా ప్రకారం మాదిగ, మాలలకు కేటాయించాలని, సోమవారం నాడు మీడియా సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతు, అదేవిధంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కచ్చితంగా భారత రాష్ట్ర సమితి నుంచి చుక్కయపల్లి మూడో వార్డుకు కచ్చితంగా మాదిగ వ్యక్తికి టికెట్ ఇవ్వాలని, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు ఒక ప్రకటనలో గౌరవ శ్రీ"మాజీ శాసనసభ్యులు, మా ప్రియతమ నాయకులు భీరం హర్షవర్ధన్ రెడ్డి కి ఒక ప్రకటనలో డీకే మాదిగ విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే ఆల్రెడీ ఎస్సీ వర్గీకరణ అంశం తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో ఆమోదం చెందింది! కాబట్టి జనాభా దామాషా ప్రకారం మాకు రాజకీయపరంగా అవకాశాలు కల్పించాలని, ఎందుకంటే మాకు ఇంతకుముందుకు రిజర్వేషన్ లేనందుకు మాదిగ మాల కులస్తులను, ప్రతి పార్టీ వాళ్లు కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారు! కాబట్టి, ప్రస్తుతం వర్గీకరణ బిల్లు ఆమోదం చెందినందుకు అందువలన మా దళితులకు రావలసిన వాటా రాజకీయపరంగా, ఆర్థికపరంగా, సామాజికపరంగా, అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందడానికి మాకు కచ్చితంగా గ్రామపంచాయతీ ఎలక్షన్స్లో రిజర్వు స్థానాలలో అదేవిధంగా మునిసిపల్ ఎన్నికలలో మా చుక్కాయిపల్లి మూడో వార్డుకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి టికెట్ కేటాయించాలని, కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు ని ఒక ప్రకటనలో వినయపూర్వకంగా తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ కోరడం జరిగింది

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కలెక్టర్

- ప్రజావాణికి 85 దరఖాస్తులు
- అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో /నగర నిజం, బీ మార్చి 24, 2025 ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికేప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజావాణికి 85 దరఖాస్తులు వచ్చాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు.

ధరణి సమస్యలు- 30, పెన్షన్-03, ఇందిరమ్మ ఇల్లు-03, ఉద్యోగ ఉపాధి పై-02, ఇతర సమస్యలు-47 మొత్తం ఈరోజు 85 దరఖాస్తులు ప్రజల నుంచి అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గిరిజాపూర్ లో..శ్రీ నాగుల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 24::::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని యాలాల మండల పరిధిలోనిగిరిజాపూర్ గ్రామంలో శ్రీ నాగుల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొని పూజలు నిర్వహించారు.మంగళవారం ఉదయం 11 గంటలకుబోనాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దౌలాపూర్ తాజా మాజీ సర్పంచ్, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ రాములు, జనార్దన్ రెడ్డి,గోపాల్ రెడ్డి, రాములు, లక్ష్మయ్య, బి.వెంకటేష్,రాంచందర్ గౌడ్, అనంతప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి నాణ్యమైన సన్న బియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం

- రేషన్ డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 24 రాష్ట్రంలోని రేషన్ కార్డు ఏప్రిల్ 1 నాణ్యమైన సన్న బియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నందున సోమవారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలోని డీలర్ల సమావేశం సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయాలని డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రెవెన్యూ. జి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి నుంచి దారులందరికీ సంకల్పించిందని, ఆ దిశగా రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. రేషన్ దుకాణాలలో సన్నబియ్యం సరఫరా అంశంపై సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రేషన్ డీలర్లు, పౌరసరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఏప్రిల్ 1 నుంచి నాణ్యమైన సన్న బియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించిందని, ఆ దిశగా రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు బియ్యం పంపిణీ చేయవద్దని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వం పంపిస్తున్న ఈ సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు మాత్రమే అందేలా చూడాలన్నారు. సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. ఇదివరకే రేషన్ డీలర్ల వద్ద ఉన్న దొడ్డు బియ్యం స్టాకును తమ వద్ద ఉంచుకోవాలని, దానికి సంబంధించి తదుపరి సూచనలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా, ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ నుంచి డీలర్ల సమక్షంలో మాత్రమే బియ్యం సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డిఎం జగన్, డీటీలు, రేషన్ డీలర్ల సంఘం నాయకులు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ ఛాంపియన్స్‌గా ఎదగాలి - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర -

- తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి పై వద్దిరాజు ప్రశంసల జల్లు
- శంషాబాద్ ఎంపీఎస్ గ్రౌండ్ వేదికగా అట్ట హాసంగా అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్స్
- మార్చి 31 వరకు కొనసాగనున్న టోర్నమెంట్స్









రాజేంద్రనగర్, మార్చి 24(నగరనిజం ప్రతినిధి):తెలంగాణ లోని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఐపీఎల్ ఛాంపియన్స్ స్థాయికి ఎదగాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆకాంక్షించారు. తెలంగాణలోని గ్రామీణ ప్రాంత క్రీడాకారులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి స్పోర్ట్స్ అకాడమీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిదని ఆయన కొనియాడారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఎంపీఎస్ క్రీడా మైదానం వేదికగా తలపెట్టిన టీటీడీసీఏ అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి ఆయన ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.... తెలంగాణ ప్రాంతంలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి చేస్తున్న కృషి ఎనలేని ప్రశంసించారు. తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా తెలంగాణలోని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఐపీఎల్ ఛాంపియన్స్ స్థాయికి ఎదగాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. మార్చి 31 నాటి వరకు జరగనున్న అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్స్ లో తెలంగాణ వ్యాప్తంగా మూడు క్రికెట్ జట్ల తో పాటు అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమీ జట్లు తలపడతాయని ఆయన వెల్లడించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిదని, అందువల్ల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ స్థాయిలో రాణించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా టాస్ వేసి ఆయన క్రికెట్ టోర్నమెంట్స్ కు శ్రీకారం చుట్టారు.

# తూప్రాన్‌లో 40 మంది ఆశా వర్కర్ల అరెస్టు

- పోలీస్ స్టేషన్ కు తరలింపు
- టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు.. ఆశా వర్కర్ల అరెస్ట్



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్, మార్చి , 24.నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్ జిల్లా ఇందల్ వాయి, సిరికొండ నుండి సి.ఐ.టి.యు పిలుపు మేరకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న ఆశా వర్కర్లను తూప్రాన్ పట్టణ 44వ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన టోల్ ప్లాజా వద్ద ఎస్.ఐ శివానందం ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేసి దాదాపు 40 మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం వారిని తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు తరలించి సాయంత్రం స్వంత పుచిక పై విడుదల చేసి వారి స్వగ్రామాలకు పంపించారు. సీఐటీయూ పిలుపు మేరకు ఆశా వర్కర్లు హైదరాబాద్ తరలి వెళ్తుండడంతో వాహనాల తనిఖీ చేపట్టారు. మరి కొంత మంది ఆశా వర్కర్లను గుర్తించి వెల్దుర్తి, శివంపేట పోలీస్ స్టేషన్లకు తరలించారు. సాయంత్రం వారిని స్వంత పుచ్చిక పై విడుదల చేసి తిరిగి వారి వారి స్వంత ఉర్లకు పంపించారు.

# ప్రజావాణికి 69 దరఖాస్తులు.



మెదక్ బ్యూరో/నగర నిజం: సంగారెడ్డి జిల్లా. జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 69 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. రెవెన్యూ శాఖ 25 , పౌరసరఫరాల శాఖ 02,సర్వే ల్యాండ్ 3, పంచాయతీ పి టి విభాగం 7, పంచాయతీరాజ్ 4,డి.ఆర్.డి.ఓ 3,మున్సిపల్ 10, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 5, విద్యాశాఖ 2, వ్యవసాయ శాఖ 3, పశు వైద్య శాఖ 2, వైద్య ఆరోగ్యశాఖ 3, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీ.ఆర్.ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, ఆర్.డి.ఓ లు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు జరగబోయే జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ జిల్లా స్థాయి సదస్సు విజయవంతం చేయండి




- మాజీ జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరితమ్మ తిరుపతయ్య

గద్వాల జిల్లా: నగర నిజం మార్చి 24 ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశానుసారం పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఈనెల తేదీ 26-3-2025 రేపు బుధవారం నాడు బీచుపల్లి దేవాలయం సాగర్ పంక్షన్ హాల్ జరిగే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయకురాలు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య హాజరవుతారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ గాంధీజీ అంబేద్కర్ కలలుగన్న గ్రామ స్వరాజ్యం రాజ్యాంగ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది.కావున గద్వాల మరియు అలంపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, తాలూకా,మండల ఆయా స్థాయిల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయగలరని కోరారు

# విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి - మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి-

- శంషాబాద్ లో ఘనంగా శ్రీ శారదా విద్యా మందిర్ స్నాతకోత్సవం
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన స్కూల్ కరస్పాండెంట్ దేవేందర్ రెడ్డి




రాజేంద్రనగర్, మార్చి 24(నగరనిజం ప్రతినిధి):విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో దేశభక్తిని అలవర్చుకోవాలని శ్రీ శారద విద్యా మందిర్ స్కూల్ కరస్పాండెంట్ మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు చిన్ననాటి నుండే చక్కని క్రమశిక్షణతో తమ జీవితాన్ని మలుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో శ్రీ శారద విద్యా మందిర్ స్నాతకొత్సవం వేడుకలు సోమవారం నాడు ఘనంగా జరిగాయి. వందలాదిగా తరలివచ్చిన తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా మాట్లాడిన స్కూల్ కరస్పాండెంట్ మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి.... నేటి ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల సరైన అవగాహన ఏర్పరచుకొని వైజ్ఞానిక భారతదేశ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. గడిచిన 36 సంవత్సరాలుగా శ్రీ శారద విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులను వివిధ రంగాలలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడానికి నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు దేవేందర్ రెడ్డి ప్రకటించారు. శ్రీ శారద విద్యా మందిర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు వివిధ రంగాలలో ప్రతిభను చాటుతూ ప్రతిభావంతులుగా ఎదుగుతున్న తీరు అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను చాటిన దాదాపు 220 మంది విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్ల తో పాటు మెడల్స్ ను బహుకరించారు.





- ఆకట్టుకున్న విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు

స్నాతకోత్సవంలో భాగంగా శ్రీ శారదా విద్యా మందిర్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్య ప్రదర్శనలు విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రధానంగా దేశభక్తిని చాటుతూ విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్స్ గ్రామదేవతల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ శారద విద్యా మందిర్ పాఠశాల కరస్పాండెంట్ దేవేందర్ రెడ్డి, డైరెక్టర్లు ప్రణవ్ తేజ రెడ్డి, కర్రె జనార్ధన్, మమత, స్కూల్ కరెస్పాండెంట్ నుస్రత్ పాతివా, మనీషా, సంధ్య, శ్రీనివాస్ రెడ్డి, అప్సర్, దైలత్ బి, అపర్ణ, ఆసియా, సోని, అఖిల, సువర్ణ, రాణి, మూర్తి, హారిక, సుస్మిత, పాల్గొన్నారు.



# పవిత్ర రంజాన్ మాసం కావున వెల్జాల్ జామే మస్జిద్ లో ముస్లిం సోదరులకు

- ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఖర్జూర పళ్ళ బాక్సుల పంపిణీ



కల్వకుర్తి : నగర నిజం మార్చి 24 రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం లోని వెల్జాల్ జామే మస్జీద్ లో సోమవారం నాడు అంతారం, జూలపల్లి, చౌదర్ పల్లి, మాదాయ పల్లి, జగబోయినపల్లి గ్రామాల ముస్లిం సోదరులకు రంజాన్ మాసం పురస్కరించుకొని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కి సహకారంతో ఖర్జూర పండ్ల బాక్సులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జామే మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎం.ఏ.సయాద్, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి.ఆరిఫ్, రషీద్, ఎండి యూసుఫ్ ,గులం హుస్సేన్, అబ్దుల్ ఖాదర్,ఇమ్రాన్, ఖాజా మైనద్దీన్, జాఫర్,అబ్బాస్, అలిమ్, అబ్దుల్ ఖాదర్, నయ్యుమ్,మన్నాన్,నాసిర్ ,రహీం,అరిఫ్,సలీం,ఆసిఫ్,అహ్మద్ ,హసిబ్,సయ్యద్ గౌస్, అక్బర్, ఆఫ్తాబ్, గౌస్ , సోహెల్, ఆదిల్, ఖయ్యూమ్, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు

# అర్జీలను పరిశీలించి పరిష్కారం చూపాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- ప్రజావాణికి మొత్తం 56 ఫిర్యాదులు



ఇబ్రహీంపట్నం, మార్చి 24 ( నగరనిజం ) : అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చూపాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (56) ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ25, ఇతర శాఖలకు 31, మొత్తం 72 దరఖస్తులు అందాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు ముగిసిన అనంతరం హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఉండే పిల్లలను జాగ్రత్తగా వారి ఇండ్లకు పంపించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని పిడి హౌసింగ్ కు తెలిపారు. గ్రామాలలో, మున్సిపాలిటీల పరిధిలో తాగునీటి కొరత ఏర్పడకుండా చూడాలని డీపీఓకు, మున్సిపల్ కమిషనర్లకు, మిషన్ భగీరథ అధికారికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

- పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్
- ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం, మార్చి 24 ( నగరనిజం ) : యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్ అన్నారు. భగత్ సింగ్ 94 వ వర్ధంతిని పురస్కరించుకొని అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరికంభాన్ని ముద్దాడిన యువ కిషోరం భగత్ సింగ్ అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. దేశానికి సంపూర్ణ స్వతంత్ర్యం కావాలని అందరినీ కూడు, గూడు, నీడ, విద్య, వైద్యం అందరికీ అందాలని వాటికోసం పోరాటం చేసిన గొప్ప మహనీయుడు భగత్ సింగ్ అని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన విప్లవ వీరులు భగత్ సింగ్ అన్నారు. నేటి యువత డ్రగ్స్,గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత డ్రగ్స్,గంజాయికి దూరంగా ఉండాలన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాడాలన్నారు. భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి ఈ.నర్సింహా, జిల్లా ఉపాధ్యక్షులు గుండె శివకుమార్, నాయకులు ప్రణయ్, విశాల్, నాగేష్, పాషా, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాల ద్వారానే విముక్తి : సీపీఐ(ఎం)

ఇబ్రహీంపట్నం, మార్చి 24 ( నగరనిజం ) : ప్రజా పోరాటాల ద్వారానే పీడిత ప్రజలకు దోపిడీ పీడనల నుండి విముక్తి జరుగుతుందని, కామ్రేడ్ భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు ఎస్.చందూనాయక్, మంతన్ గౌరెల్లి మాజీ ఎంపీటీసీ, మండల కమిటీ సభ్యులు కే.తావునాయక్ లు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కామ్రేడ్ భగత్ సింగ్ చిన్నప్పటి నుంచి లౌకిక భావాలతో విస్తృతమైన ప్రజా పోరాటాల ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కులం మతం ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరినీ సంఘటితం చేసి పోరాడారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్ర వక్రీకరణలు విభజన విద్వేష రాజకీయాలతో బ్రిటిష్ వారిని మించి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కామ్రేడ్ భగత్ సింగ్ ఆశయాలకు భిన్నంగా పాలన నడిపించడమే కాకుండా మళ్లీ కామ్రేడ్ భగత్ సింగ్ వారసులం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్య విస్తృత ప్రజా ఉద్యమాల ద్వారా స్వాతంత్రోద్యమ కాంక్షను పెంచారని అన్నారు. ప్రజా పోరాటాలు వ్యక్తితో ప్రారంభమై ఒక వ్యక్తితో ముగిసేవి కాదని సమాజంలో దోపిడీ, పీడన ఉన్నంతవరకు పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్న కామ్రేడ్ భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న శ్రమ దోపిడి పీడనలకు, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా యువత ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద యుద్ధాల దోపిడీ పీడన నుండి మానవజాతి సామాజిక వ్యవస్థను నెలకొల్పడమే అంతిమ లక్ష్యంగా జీవితాంతం పోరాడిన కామ్రేడ్ భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజల పక్షాన చివరిదాకా సీపీఎం పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మంతన్ గౌరెల్లి శాఖ కార్యదర్శి కందుల శ్రీరాములు, నాయకులు బట్టు జంగయ్య, సభావత్ రవి, కే.కుమార్, రంగమ్మ, కిషన్, లక్ష్మ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# దామరచెడ్ లో..ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

- అభివృద్ధి ప్రదాత సిఎం రేవంత్ రెడ్డి
- బషీరాబాద్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 24::: బీసీలకు 42శాతంరిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషే కం నిర్వహించారు. అనంతరం పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ.. అనేక రంగాలలో అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనదక్షులని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో మండల ఎంఆర్పిఎస్ కొనిగిరి నర్సిములు, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీశైలం, రాజవర్ధన్ రెడ్డి , శ్రీకాంత్, అంజిలప్ప, కిష్టప్ప, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE